


# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680

సంపుటి : 3 | సంచిక : 236 | మార్చ్ 13 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

9490056011,9603969335



# సంగెం భూ మాయ - 2

దిండి గోదారిపై ఎందుకంత ప్రేమ

సంగెం భూ మాయ వెనక కుట్రదారులు ఎవరు

దర్జాగా ధరణిలోనే అధికారుల చాతుర్యం

నాలా కన్వర్షన్ గా మారిన భూదాన్ భూమి




Government of Telangana

Statement of Encumbrance on Property (EC)

Statement of Encumbrance on Agricultural land with Survey number 32/7/3 in village of Sangam Mandal of Keshampeta District Rangareddy .

| S. No. | Description of property (Survey number, Extent, PPB number) | Transaction date | Name of parties Executants (Ex)/ Claimant (CL) | Nature of Deed/ Transaction ID/ Original Survey No/ Original Extent/ Transacted extent/ Market Value | Tahsildar office/ Document Number/year |
|---|---|---|---|---|---|
| 1 | Pattadar Name :దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ Khata No : 60691 Survey No : 32/7/3 Extent (Ac. Gts) : 9.2900 Passbook No : T05120021564 | | దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్(DINDI BY GODAVARI RESORTS PRIVATE LIMITED) (Pattadar) దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్(DINDI BY GODAVARI RESORTS PRIVATE LIMIT (Applicant) | Converted to Nonagriculture land With transaction No. : 2200043914 Original survey No - 32/7/1 Original Extent (Ac. Gts) - 9.2900 Transacted Extent (Ac. Gts) - 9.2900 | Tahsildar & Jt. Sub Registrar Office Name – Keshampeta |
| 2 | Pattadar Name :దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ Khata No : 60691 Survey No : 32/7/1 Extent (Ac. Gts) : 9.2900 Passbook No : T05120021564 | 27/12/2021 | [illegible] ) (SE) దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్(DINDI BY GODAVARI RESORTS PRIVATE LIMITED) (BU) | DEED With transaction No. : 2101099596 Original survey No - 32/7/1 Original Extent (Ac. Gts) - 9.2900 Transacted Extent (Ac. Gts) - 9.2900 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Keshampeta 4135/2021 |

Disclaimer – Above Encumbrance details are based on the transaction done in Dharani Portal from 29th Oct 2020 onwards.

## శంషాబాద్ లిమ్స్ హాస్పిటల్ ను ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ప్రారంభోత్సవానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తదితరులు

**మన దునియా,రంగారెడ్డి జిల్లా శంషాబాద్:మార్చి 12**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో నూతనంగా ఏర్పాటుచేసిన లిమ్స్ హాస్పిటల్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతులమీదుగా ప్రారంభించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్,



## కల్వకుంట్ల కవిత ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కీలక పరిణామం

16వ తేదీన విచారణకు హాజరు కావాలంటూ సమన్లు ఇచ్చిన సీబీఐ

దీనిపై తన లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నానన్న కవిత



ఢిల్లీ మద్యం పాలసీ కేసులో

## మానవత్వంతో వైద్య సాయం అందించాలి: సీఎం రేవంత్ రెడ్డి

**మన దునియా,హైదరాబాద్,మార్చి12:**



రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కేవలం భవన నిర్మాణంతోనే సాధ్యం కాదు, నాణ్యమైన విద్య, వైద్యం సామాన్యుడికి చేరినప్పుడే అసలైన ప్రగతి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'వైద్యం యాంత్రికంగా ఉండకూడదు.. అది మానవత్వంతో కూడిన సేవగా ఉండాలి' అనే నినాదంతో

## ఇది ప్రారంభం మాత్రమే... గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది: రాహుల్ గాంధీ

దేశానికి ఇంధన సంక్షోభం ముంచుకొస్తోందని రాహుల్ గాంధీ హెచ్చరిక

గ్యాస్, పెట్రోల్, ఎల్పీజీ సరఫరాలో తీవ్ర సమస్యలు తప్పవని ఆందోళన

ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాలే ఈ పరిస్థితికి కారణమని విమర్శ

ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని సూచన

ఈ అంశంపై మాట్లాడేందుకు లోక్‌సభలో అనుమతి నిరాకరించారని వెల్లడి



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## శంషాబాద్ లిమ్స్ హాస్పిటల్ ను ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. లిమ్స్ ఆసుపత్రి యజమాని డాక్టర్ రామరాజు ఆహ్వానం మేరకు పలువురు ప్రముఖులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాణ్యమైన వైద్యాన్ని అందించి వైద్య సేవలో భాగస్వాములు కావాలని పేద ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని పలువురు ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. ఈ సందర్భంగా పలువురికి యాజమాన్యం ఘనంగా సన్మాన సత్కారాలు చేసింది..

## మానవత్వంతో వైద్య సాయం అందించాలి: సీఎం రేవంత్ రెడ్డి

కాంగ్రెస్ సర్కార్ కీలక అడుగులు వేస్తోందని తెలిపారు. హైదరాబాద్ నగరం నేడు ప్రపంచ పటంలో నిలవడానికి గత పాలకులు ఎంతో కృషి చేశారు అని అన్నారు. హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ హాస్పిటల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ' నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, పీవీ నరసింహారావుల సరళీకరణ విధానాలు హైదరాబాద్ అభివృదీ?కి బీజం వేశాయి. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు హయాంలో హైటెక్ సిటీ పూర్తి కావడంతో నగరం ఐటీ హబ్‌గా రూపాంతరం చెందింది. దేశంలోని ఫార్మా ఉత్పత్తుల్లో 40 శాతం వాటా ఒక్క హైదరాబాద్‌దే కావడం ఎంతో గర్వకారణం. కరోనా సమయంలో ప్రపంచాన్ని కాపాడిన మూడు వ్యాక్సిన్లు మన జినోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి కావడం రాష్ట్రానికి గర్వకారణం' అని అన్నారు.అంతకుముందు అల్లు సినిమాస్' పేరుతో అల్లు అరవింద్ నెలకొల్పిన భారీ మల్టీప్లెక్స్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. దివంగత నటుడు అల్లు రామలింగయ్య విగ్రహానికి నివాళు లర్పించారు. గురువారం సాయంత్రం ఈ వేడుక సినీ, రాజకీయ నాయకుల సమక్షంలో గ్రాండ్ గా జరిగింది..

## కల్వకుంట్ల కవిత ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు

కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నివాసానికి ఈరోజు సీబీఐ అధికారులు వచ్చారు. మధ్యాహ్నం హైదరాబాద్‌లోని కవిత నివాసానికి వెళ్లిన సీబీఐ అధికారులు, ఈ నెల 16వ తేదీన విచారణకు హాజరు కావాలని కోరుతూ ఆమెకు సమన్లు అందజేశారు.ఫిబ్రవరి 27న ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసులో కవితతో పాటు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా సహా 23 మందిని డిశ్చార్జ్ చేస్తూ సంచలన తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. సీబీఐ మోపిన అభియోగాలు నిరాధారమని కోర్టు అప్పట్లో పేర్కొంది. ట్రయల్ కోర్టు ఇచ్చిన డిశ్చార్జ్ ఉత్తర్వులను సవాల్ చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు... ట్రయల్ కోర్టులో ఈడీ కేసు విచారణను వాయిదా వేయాలని ఆదేశించడంతో పాటు, ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలోనే సీబీఐ అధికారులు కవితకు సమన్లు అందించారు.ఈ అంశంపై కవిత ఎక్స్ వేదికగా స్పందిస్తూ... "ఈరోజు మధ్యాహ్నం సీబీఐ అధికారులు నాకు నోటీసులు అందజేశారు. దీనిపై నా లీగల్ టీమ్‌తో చర్చిస్తున్నాను. చట్టంపై నాకు నమ్మకం ఉంది. విచారణకు సంపూర్ణంగా సహకరిస్తాను" అని పేర్కొన్నారు.

## తన పేరులో తండ్రి పేరును తొలగించిన హీరో విజయ్ కుమారుడు

**తమిళ స్టార్ విజయ్ కుటుంబంలో మరో కీలక పరిణామం**

**తండ్రి పేరును తొలగించి తల్లి పేరును చేర్చుకున్న కుమారుడు జాసన్ సంజయ్**

**ఇప్పటికే సోషల్ మీడియాలో తండ్రిని అన్‌ఫాలో చేసిన జాసన్**



తమిళ స్టార్ హీరో, టీవీకే పార్టీ అధినేత విజయ్ వ్యక్తిగత జీవితం ఇప్పుడు కోలీవుడ్‌లో, తమిళనాడు రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. రాజకీయాల్లో బిజీ అవుతున్న తరుణంలోనే ఆయన కుటుంబంలో చోటుచేసుకున్న ఈ పరిణామాలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ముఖ్యంగా విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ తీసుకున్న నిర్ణయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.దర్శకుడిగా తన అరంగేట్ర చిత్రం 'సిగ్మా' పనుల్లో బిజీగా ఉన్న జాసన్ సంజయ్... తన తండ్రి విజయ్ పేరును తన పేరు పక్కన నుంచి తొలగించాడు. తాజా సమాచారం ప్రకారం, తన పేరులో తన తండ్రి అక్షరం 'ఎ'ని తొలగించి... 'జీుంశీఅ ఝఱఅయిఎ ూ' గా మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఇక్కడ 'ూ' అంటే తన తల్లి సంగీత పేరును సూచిస్తుంది. గతంలోనే సోషల్ మీడియాలో తండ్రిని అన్‌ఫాలో చేసిన జాసన్, ఇప్పుడు ఏకంగా తండ్రి పేరునే పక్కన పెట్టడం గమనార్హం.మరోవైపు, విజయ్ భార్య సంగీత విడాకుల కోసం చెంగలపట్టు ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించడం తమిళనాట కలకలం రేపింది. విజయ్ ఒక నటితో వివాహేతర సంబంధం పెట్టుకున్నారని, అది తనను మానసిక వేదనకు గురిచేసిందని ఆమె తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ విషయంలో పిల్లలు ఇద్దరూ (జాసన్ సంజయ్, దివ్య సాషా) తల్లికే మద్దతుగా నిలిచినట్లు సమాచారం. తనతో పాటు పిల్లల పోషణ కోసం భృతి చెల్లించాలని, అలాగే తమ నివాసం విషయంలో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని ఆమె కోర్టును కోరారు.రాజకీయాల్లోకి అడుగుపెట్టి 2026 అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న విజయ్‌కు, ఈ కుటుంబ కలహాలు, విడాకుల వ్యవహారం పెద్ద సవాలుగా మారే అవకాశం ఉంది. ప్రస్తుతం జాసన్ సంజయ్ తన తల్లికి అండగా ఉంటూనే, తన సినీ కెరీర్‌ను విజయ్‌తో సంబంధం లేకుండా స్వతంత్రంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు సమాచారం.

# ఇది ప్రారంభం మాత్రమే... గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది: రాహుల్ గాంధీ

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దేశ ఇంధన భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాల కారణంగా దేశం త్వరలో గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధనాల విషయంలో తీవ్ర సవాళ్లు ఎదుర్కోబోతోందని హెచ్చరించారు. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది... ఇది ప్రారంభం మాత్రమే అని అన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే మేల్కొని, తగిన ఏర్పాట్లు చేయాలని గురువారం డిమాండ్ చేశారు.పార్లమెంట్ వెలుపల విలేకరులతో మాట్లాడిన రాహుల్ గాంధీ, దేశంలో నెలకొన్న గ్యాస్, ఎల్పీజీ పరిస్థితిపై సభలో మాట్లాడేందుకు తాను ప్రయత్నించగా, తనకు అనుమతి లభించలేదని తెలిపారు. "సాధారణంగా సభలో మాట్లాడటానికి ఒక పద్ధతి ఉంటుంది. కానీ ఇప్పుడు కొత్త విధానం మొదలైనట్లుంది. నేను మాట్లాడాలనుకున్న అంశంపై ముందు మంత్రి నిర్ణయిస్తారు, ఆ తర్వాతే నేను మాట్లాడాలి. మళ్ళీ ఆ తర్వాత మంత్రి స్పందిస్తారు. ఈ కొత్త పద్ధతి ఆశ్చర్యంగా ఉంది" అంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, "రాబోయే రోజుల్లో గ్యాస్, పెట్రోల్, అన్ని రకాల ఇంధనాలు పెద్ద సమస్యగా మారనున్నాయి. ఎందుకంటే మన ఇంధన భద్రత దెబ్బతింది. ప్రభుత్వ లోపభూయిష్ట విదేశాంగ విధానం ఈ సమస్యను సృష్టించింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ మేల్కొని సన్నాహాలు ప్రారంభించాలి. లేకపోతే కోట్లాది మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమవుతారు" అని స్పష్టం చేశారు.ఈ సమస్య కేవలం ఇరాన్ వంటి దేశాలు ఇంధన సరఫరాను అనుమతిస్తాయా లేదా అనేదాని కంటే చాలా పెద్దదని రాహుల్ అన్నారు. "మనం ఒక అస్థిరమైన కాలంలోకి అడుగుపెడుతున్నాం. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మన ప్రజలు ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని తెలిపారు.తాను చేస్తున్నది రాజకీయ విమర్శ కాదని, రాబోయే పెను ప్రమాదం గురించి కేవలం హెచ్చరిస్తున్నానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. "ఇది రాజకీయ ప్రకటన కాదు. నా కళ్లకు ఓ పెద్ద సమస్య కనిపిస్తోంది. ప్రపంచం మారుతోంది, దాని నిర్మాణం కూడా మారుతోంది. కాబట్టి మనం కూడా మన ఆలోచనా ధోరణిని మార్చుకోవాలి. స్పష్టతతో పనిచేయకపోతే, మారుతున్న ప్రపంచంలో భారత్‌ను 'కేంద్రంగా' నిలపకపోతే సమస్యలు తప్పవు" అని ఆయన పేర్కొన్నారు.


# సంగెం భూ మాయ - 2

**మన దునియా,రంగారెడ్డి జిల్లా సంగెం:మార్చి 12**

వడ్డించే వాడు మనోడైతే వెనకబంతిలో కూర్చున్నా పరవాలేదు అనే సామెత చందంగా అధికారులు మనకు సహకరిస్తే రికార్డుల్లో ఎలాంటి స్వభావం ఉన్న భూములైనా ఇట్టే మనకు అనుకూలంగా మారిపోతాయనడానికి రంగారెడ్డి జిల్లా సంగెం గ్రామంలోని భూదాన్ భూమినే నిదర్శనంగా చెప్పవచ్చు. ప్రభుత్వ, అసైన్, భూదాన్ భూములు వంటివి అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన అధికారులే వారికి అండగా నిలవడంతో ఆ గ్రామంలో భూదాన్ భూములు బడా వ్యాపారవేత్తల చేతుల్లోనికి వెళ్లిపోయాయి.

**అసలేం జరిగింది...?**

కేశంపేట మండలం సంగెం గ్రామంలోనీ సర్వే నెంబర్ 32/7 లో గల 10–29 గుంటల భూదాన్ భూమినీ అమాయక రైతులకు డబ్బు ఆశ చూపి 2016 సంవత్సరంలో 13807/2016, 13808/2016 డాక్యుమెంట్స్ ద్వారా అక్రమంగా కొందరు రియల్ వ్యాపారులు ఎజిపిఎ చేసుకున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ ఏజీపీఏ తంతు ముగిసిన సరిగ్గా రెండు వారాల వ్యవధిలోనే సదరు రియల్ వ్యాపారి మళ్ళీ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో మేనేజ్ చేసి 14415/2016 డాక్యుమెంట్ నెంబర్ ద్వారా శివశంకర్ టపారియా అనే వ్యక్తికి భూదాన్ భూమిని విక్రయించారు. ఇలా భూదాన్ భూమిని కొన్న శివశంకర్ టపారియా సరిగ్గా మూడు నెలల కాలం తరువాత సదరు భూదాన్ భూమి డాక్యుమెంట్లను తెలివిగా రంగారెడ్డి మహేశ్వరంలోని ది కాస్మోస్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ లో డిపాజిట్ చేసి లోన్లు కూడా తీసుకున్నాడు. ఆ తరువాత 2021 సంవత్సరం డిసెంబర్ 27 న శివ శంకర్ టపారియా నుండి దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ధరణి లో సదరు భూమిని డాక్యుమెంట్ 4135/2021 ద్వారా కొనుగోలు చేసి భూదాన్ భూమినీ నాన్ అగ్రికల్చర్ ల్యాండ్స్ గా కన్వర్షన్ కూడా చేయించారు. ఇంకే ముందు ధరణి, ప్రస్తుతం భూ మాత రికార్డుల్లో సదరు భూములు దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున దర్శనమివ్వడమే గాక నాలా కన్వర్షన్ జరిగినట్లు చూపుతున్నాయి. ఇందులో కొసమెరుపు ఏమిటి అంటే ధరణి, భూ మాత రికార్డుల్లో అధికారులు నాన్ అగ్రికల్చర్ ల్యాండ్స్ గా కన్వర్ట్ చేసిన భూములు భూదాన్ పట్టా భూములేనని చూపుతున్నాయి. మరి భూదాన్ భూముల జోలికి పోవద్దని తెలిసినా అధికారులు దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పై ఎందుకంత ప్రేమ చూపారనేధి ప్రశ్నార్ధకం.



Government of Telangana

Statement of Encumbrance on Property (EC)

Statement of Encumbrance on Agricultural land with Survey number 32/7/3 in village of Sangam Mandal of Keshampeta District Rangareddy .

| S. No. | Description of property (Survey number, Extent, PPB number) | Transaction date | Name of parties Executants (Ex)/ Claimant (CL) | Nature of Deed/ Transaction ID/ Original Survey No/ Original Extent/ Transacted extent/ Market Value | Tahsildar office/ Document Number/year |
|---|---|---|---|---|---|
| 1 | Pattadar Name :దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ Khata No : 60691 Survey No : 32/7/3 Extent (Ac. Gts) : 9.2900 Passbook No : T05120021564 | | దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్(DINDI BY GODAVARI RESORTS PRIVATE LIMITED) (Pattadar) దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్(DINDI BY GODAVARI RESORTS PRIVATE LIMITT (Applicant) | Converted to Nonagriculture land With transaction No. : 2200043914 Original survey No - 32/7/1 Original Extent (Ac. Gts) - 9.2900 Transacted Extent (Ac. Gts) - 9.2900 | Tahsildar & Jt. Sub Registrar Office Name – Keshampeta |
| 2 | Pattadar Name :దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ Khata No : 60691 Survey No : 32/7/1 Extent (Ac. Gts) : 9.2900 Passbook No : T05120021564 | 27/12/2021 | శివ శంకర్ టపారియా టపారియా ) (SE) దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్(DINDI BY GODAVARI RESORTS PRIVATE LIMITED) (BU) | DEED With transaction No. : 2101099596 Original survey No - 32/7/1 Original Extent (Ac. Gts) - 9.2900 Transacted Extent (Ac. Gts) - 9.2900 Market Value - | Tahsildar & Jt. Sub Registrar Office Name – Keshampeta 4135/2021 |

Disclaimer – Above Encumbrance details are based on the transaction done in Dharani Portal from 29th Oct 2020 onwards.

**పేదల భూముల్లో పెద్దల దర్జా...**


నిరుపేదలు ఉండాల్సిన భూములను అక్రమ పద్ధతిలో తమ పేర్లపై మార్పిడి చేసుకోవడమే కాకుండా ఆ భూముల చుట్టూ ప్రహరీ గోడను ఏర్పాటు చేసి దిండి బై గోదావరి రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పెద్దలు దర్జా ప్రదర్శిస్తున్నారు. రూ.30 కోట్ల విలువైన భూములను తమ కబందాల్లోకి తీసుకోవడంలో అధికారులు బడా బాబులకు జీ హుజూర్ అన్నట్లు తెలుస్తుంది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా అమోయ్ కుమార్ పనిచేస్తున్న సమయంలోనే ఈ భూదాన్ భూమీ ధరణి పోర్టల్ లో రిజిస్ట్రేషన్, నాలా కన్వర్షన్ జరిగి పోయింది. భూదాన్ భూముల వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొన్న సదరు కలెక్టర్ ఆదేశాల మేరకే కింది స్థాయి సిబ్బంది పనిచేశారా...? లేక డబ్బులకు కక్కుర్తి పడి ఇలా చేశారా అనే పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సంగెం లో జరిగిన ఈ భూదాన్ భూమాయ గురించి 'వార్త' పత్రికలో ప్రధానంగా కథనం స్థానికంగా సంచలనం సృష్టించింది. సంగెం లో భూదాన్ భూముల్లో ఇంత కుట్ర జరిగిందా అని అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. అప్పుడు అధికారులు అలా చేస్తే ఇప్పుడు ఈ తతంగమంతా బయటకి రావడంతో ప్రస్తుతం ఉన్న అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి..

# యుద్ధం వల్ల అమెరికాకు భారీగా ఖర్చు.. తొలి 6 రోజుల్లోనే లక్ష కోట్లు

**ఇరాన్ పై దాడులకు అత్యాధునిక మిసైళ్లు ప్రయోగిస్తున్న అగ్రరాజ్యం**

**యుద్ధం సుదీర్ఘంగా కొనసాగే సూచనలతో అదనపు నిధుల కోసం ట్రంప్ సర్కార్ వేట**

**మరో 50 బిలియన్ డాలర్ల బడ్జెట్ కేటాయించాలని కాంగ్రెస్ కు ప్రతిపాదనలు**




పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు అగ్రరాజ్యం అమెరికాకు చమటలు పట్టిస్తున్నాయి. గత 12 రోజులుగా ఇరాన్‌పై చేస్తున్న దాడులకు అమెరికా మంచినీళ్లలా డబ్బు ఖర్చు చేస్తోంది. యుద్ధం మొదలైన మొదటి ఆరు రోజుల్లోనే డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం ఏకంగా 11.3 బిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. భారత కరెన్సీలో ఇది దాదాపు లక్ష కోట్ల రూపాయలకు పైమాటే. సెనేటర్లతో జరిగిన అంతర్గత సమావేశంలో రక్షణ శాఖ అధికారులు ఈ గణాంకాలను బయటపెట్టారు. గత నెల 28న యుద్ధం మొదలైన తొలి రెండు రోజుల్లోనే సుమారు 5.6 బిలియన్ డాలర్ల విలువైన అత్యాధునిక ఆయుధ సామగ్రిని అమెరికా ప్రయోగించింది. అయితే, క్షేత్రస్థాయిలో వాస్తవ ఖర్చు ఈ అంచనాల కంటే చాలా ఎక్కువగా ఉండొచ్చని సెనేటర్ క్రిస్ కూన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధం సుదీర్ఘంగా కొనసాగే సూచనలు కనిపిస్తుండటంతో అదనపు నిధుల కోసం ట్రంప్ సర్కార్ వేట మొదలుపెట్టింది. త్వరలోనే మరో 50 బిలియన్ డాలర్ల బడ్జెట్ కేటాయించాలని కోరుతూ వైట్‌హౌస్ కాంగ్రెస్‌కు ప్రతిపాదనలు పంపనుంది. ఇప్పటికే అమెరికా రక్షణ శాఖ నిల్వలు నిండుకుంటున్నాయని, ప్రస్తుత యుద్ధం సైనిక శక్తిని మరింత కుంగదీస్తుందని కాంగ్రెస్ సభ్యులు హెచ్చరిస్తున్నారు. మరోవైపు, దేశంలో ఇంధన సంక్షోభం తలెత్తకుండా చమురు నిల్వలను విడుదల చేసేందుకు కూడా అమెరికా సన్నాహాలు చేస్తోంది.

మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం
మార్చ్ । శుక్రవారం । 13 । 2026



# అగ్రిగోల్డ్ వెంచర్ లో మట్టి త్రవ్వకాలు..!

**రాత్రివేళ రహస్యంగా మట్టి తరలింపు**

**అక్రమ మట్టి తరలింపు పై ఎస్ఓటి అధికారుల దాడులు**

**మూడు టిప్పర్ వాహనాలు - ఒక జెసిబి సీజ్**

**విర్యాల పరిధిలోని శ్యామలబండ తండాలో ఘటన**

**కేసు నమోదు చేసినట్టు షాద్ నగర్ పట్టణ సీఐ కె. సీతారాం వెల్లడి**



**మన దునియా,షాద్ నగర్:మార్చి 12**

వివాదాస్పదంగా మూతపడిన ఓ వెంచర్లో అడిగేవారు ఉండరని కొందరు ఘనులు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతూ పబ్బం గడుపుకుంటున్నారు. దాదాపు వెంచర్ లో ఉన్న ప్లాట్లను ధ్వంసం చేసి దాదాపు పది ఎకరాల వరకు పెద్ద ఎత్తున మట్టి తవ్వకాలు కొంతకాలంగా జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం తెలియడంతో ఎస్ఓటి పోలీసులు ఆకస్మిక దాడులు జరిపి నిందితులను పట్టుకున్నారు. అర్ధరాత్రి తర్వాత రహస్యంగా ఫరుక్ నగర్ మండలం విర్యాల గ్రామపంచాయతీ పరిధిలోని శ్యామలబండ తండా సమీపంలో ఉన్న అగ్రిగోల్డ్ వెంచర్ లో గత కొంతకాలంగా అక్రమ మట్టి తరలింపు కార్యక్రమం రహస్యంగా కొనసాగుతోంది. అయితే బాధ్యత గల పదవిలో ఉన్న విర్యాల గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు జటావత్ శంకర్, అదేవిధంగా జరుపుల వెంకట నాయక్ ఇద్దరు కలిసి ఈ మట్టి వ్యాపారం రహస్యంగా నిర్వహిస్తున్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. అగ్రిగోల్డ్ వెంచర్ వివాదాస్పదంగా ఉండడంతో ఇందులో ఉన్న ఇళ్ల స్థలాలు తదితర అంశాలపై కోర్టులో కేసులు గొడవలు నడుస్తున్న నేపథ్యంలో ఎవరు పట్టించుకోవడం లేదు. ఇదే అదునుగా భావించిన సదరు నాయకులు ఇందులో మట్టి తవ్వకాలు జరిపితే ఎవరికి తెలియదన్న ధైర్యంతో రాత్రింబవళ్లు కొంతకాలంగా మట్టి వ్యాపారాన్ని ప్రభుత్వం కంట పడకుండా తరలిస్తున్నారు. విషయం బయటికి పొక్కడంతో సమాచారం సేకరించిన ఎస్వోటీ పోలీసులు రాత్రి అక్రమ మట్టి తవ్వుతున్న విషయం తెలుసుకొని వెంటనే మూడు టిప్పర్ లారీలు ఒక జెసిబి వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ సమాచారాన్ని పట్టణ సీఐ కె సీతారాంను మీడియా కోరగా మూడు వాహనాలు ఒక జెసిబి వాహనం సీజ్ చేసిన మాట వాస్తవమేనని ధ్రువీకరించారు. వీటిపై కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. బాధ్యత గల వార్డు సభ్యుడు హోదాలో ఉండి మట్టి తవ్వకాలు చేస్తున్న జటావత్ శంకర్ మరో వ్యక్తి జరుపుల వెంకట నాయక్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు..

# ఐపీఎస్ సునీల్ నాయక్‌కు పోలీసుల ప్రశ్నల సెగ: రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో ముమ్మర విచారణ

**మన దునియా,గుంటూరు:మార్చి 12**




గుంటూరు : మాజీ ఎంపీ, ప్రస్తుత అసెంబ్లీ ఉప సభాపతి రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఏడవ రోజు విచారణ అత్యంత కీలకంగా సాగింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్‌ను గుంటూరు సీసీఎస్ స్టేషన్‌లో విచారణాధికారి, విజయనగరం ఎస్పీ దామోదర్ సుదీర్ఘంగా ప్రశ్నించారు.

విచారణలో కీలక అంశాలు:

?ప్రశ్నల వర్షం : రఘురామను వైద్య పరీక్షల నిమిత్తం జీజీహెచ్‌కు తీసుకెళ్లినప్పుడు నిబంధనలు ఎందుకు పాటించలేదని పోలీసులు నిలదీశారు. గాయాలు స్పష్టంగా కనిపిస్తున్నా, తప్పుడు నివేదిక ఇవ్వాలని వైద్యులపై ఒత్తిడి తెచ్చింది ఎవరనే కోణంలో ప్రశ్నల వర్షం కురిపించారు.

నీళ్లు నమిలిన అధికారి : పోలీసుల ప్రశ్నలకు సునీల్ నాయక్ పొడిపొడిగా సమాధానాలు ఇస్తూ తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా "ఈ కుట్ర వెనుక అసలు సూత్రధారులు ఎవరు?" అన్న ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పలేక నీళ్లు నమిలినట్లు సమాచారం.

ఆరోగ్యంపై నిర్లక్ష్యం : హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన సమయంలోనే రఘురామకు గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని తెలిసినా, కస్టడీలో కనీస జాగ్రత్తలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించగా.. సునీల్ నాయక్ మౌనమే సమాధానంగా నిలిచింది.

కోర్టు ఆదేశాలు: హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 12వ తేదీ వరకు విచారణ కొనసాగనుంది. తదుపరి నివేదిక ఆధారంగా పోలీసులు తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ విచారణలో వెలుగుచూసే అంశాలు రాష్ట్ర రాజకీయాల్లో మరియు పోలీస్ శాఖలో మరిన్ని సంచలనాలకు దారితీసేలా కనిపిస్తున్నాయి.

# ఎంపీ వద్దిరాజు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో సమావేశం

**మన దునియా,న్యూఢిల్లీ:మార్చి 12**



అనేక అనర్థాలు, ఎంతోమంది ఆత్మహత్యలకు కారణంగా మారిన "పారాక్వాట్ డైక్లోరైడ్"అనే గడ్డిమందును నిషేధించాల్సిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖల మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కోరారు.ఎంపీ రవిచంద్ర ఢిల్లీలో గురువారం సాయంత్రం మంత్రి చౌహాన్ తో సమావేశమై గడ్డిమందు (పురుగుల మందు) వల్ల చోటు చేసుకుంటున్న అనర్థాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి వినతిపత్రం సమర్పించారు.విషపూరితమైన ఈ గడ్డిమందుకు విరుగులేదని,చుక్క మింగినా ప్రాణాలు కోల్పోవాల్సిందేనని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని వైద్యులు కూడా నిర్ధారించడం జరిగిందని మంత్రి చౌహాన్ దృష్టికి ఎంపీ రవిచంద్ర తీసుకువచ్చారు.ఈ పురుగుల మందును సుమారు 70 దేశాలు ఇప్పటికే నిషేధించడం జరిగిందని వినతిపత్రంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.ఈ విషపూరిత పురుగుల మందును నిషేధించి ఆత్మహత్యలు చోటు చేసుకోకుండా వెంటనే నిర్ణయం తీసుకోవలసిందిగా ఎంపీ వద్దిరాజు కేంద్ర మంత్రి చౌహాన్ కు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల అమలుకై హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయండి.

**పినపాక ప్రభాకర్, రాష్ట్ర కన్వీనర్, కార్మిక సంక్షేమ సంఘం తెలంగాణ.**

**మన దునియా,హైదరాబాద్: మార్చి12**



తెలంగాణ ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రత్యేక్ష్య కార్యాచరణ ప్రకటించి, అమలు చేయాలని ఈ నెల 14 న , శనివారం నాడు హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ సమైక్య ఆధ్వర్యంలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలంగాణ ఉద్యమ కారులను, ఉద్యమ సంఘాలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల వీరోచిత పోరాటం, అమరుల త్యాగ ఫలితం గా ఏర్పడిన తెలంగాణాలో నేటికి ఉద్యమ కారులకు సరైన గౌరవం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల అమలుపై కోడా నేటికి సరైన ప్రణాళిక లేదని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో హామీల అమలుకై కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని, లేని పక్షంలో "తెలంగాణ సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ కరుణాకర్ దేశాయ్" ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు కార్యాచరణ సిద్ధం చేయనున్నట్లు తెలిపారు.. తెలంగాణ సమాఖ్య లో విద్యావంతులు, న్యాయ నిపుణులు, సీనియర్ జర్నలిస్టులు, ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాలు భాగస్వామ్యంగా, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి, ఉద్యమ కారుల సంక్షేమంపై చర్చించనున్నట్లు తెలిపారు. కనుక ఈ సమావేశంలో ఉద్యమ కారులు, విద్యావేత్తలు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..

# కలెక్టర్ గారూ.. ఉప సర్పంచుల "చెక్ పవర్" కు చెక్ పెట్టండి..

**అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారు..**

**రాజకీయ వైశమ్యాలు సృష్టిస్తున్నారు..**

**కొత్తూరు సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ సంచలన వ్యాఖ్యలు..**

**ఉప సర్పంచుల పెత్తనంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్న సర్పంచుల సంఘం**

**మన దునియా,కొత్తూరు:మార్చి 12**



అభివృద్ధి పనులకు అడ్డం పడుతూ.. రాజకీయ వైషమ్యాలను సృష్టిస్తూ.. గ్రామాల అభివృద్ధి జరగకుండా ఇబ్బందులు పెడుతున్న "ఉప సర్పంచ్" ల చెక్ పవర్ ను రద్దు చేయాలని కొత్తూరు మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు "ఎర్రోళ్ల జగన్" డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కు ఆయన ఫిర్యాదు చేశారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన చెక్కులకు సంబంధించి సర్పంచ్, ఉప సర్పంచ్ ల సంతకాలు అవసరం ఉండగా, పార్టీలపరమైన వివాదాలతో ఉపసర్పంచులు సంతకాలు చేయకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆయన ఫిర్యాదులో తెలియజేశారు. వీరి చర్యల వల్ల గ్రామీణ ప్రాంతాలలో వీధి దీపాల ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణం, కాలువల నిర్మాణం, పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీరు వంటి పనులు ముందుకు సాగక గ్రామ ప్రజలతో తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని, పాలనపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. పార్టీపరమైన విభాగాలతో ఉపసర్పంచులు రాజకీయాలు చేస్తూ పాలనను ముందుకు సాగనివ్వకపోవడంతో పాలనా వ్యవస్థ స్తంభించిపోతుందని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపసర్పంచ్లు బ్లాక్మెయిల్ సంస్కృతిని ప్రోత్సహిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అందుకే పాలన సౌలభ్యత కోసం ఉపసర్పంచ్ ల చెక్ పవర్ ను రద్దు చేయాలని కోరారు. ప్రత్యామ్నాయంగా గ్రామ కార్యదర్శి, లేదా మండల అభివృద్ధి అధికారికి బాధ్యతను అప్పగించాలని సూచించారు. ఈ సమస్యపై ప్రభుత్వానికి ప్రత్యేక నివేదిక పంపి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఇది గ్రామాల అభివృద్ధికి దోహదం చేస్తుందని, అభివృద్ధిలో రాజకీయాలను దూరం చేస్తుందని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. వార్డు సభ్యుల సంతకాలతో కూడిన ప్రతిని జిల్లా కలెక్టర్ కు ఆయన పంపించారు..గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కడుపులో గడ్డను ... బిడ్డ అని చెబుతూ 9 నెలలుగా ప్రభుత్వ డాక్టర్లు వైద్యం చేశారు ...

# ఇమ్మడి గోపి ముదిరాజ్ హత్య బాధాకరం.

**హత్య కు ప్రేరేపించిన నిందితులను ప్రభుత్వం శిక్షించాలి..**

**మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్**

**మన దునియా నిజామాబాద్ జిల్లా,ఇందల్వాయి,లింగాపూర్: మార్చి12**

నిజామాబాద్ జిల్లా, ఇందల్వాయి మండలం, లింగాపూర్ గ్రామానికి చెందిన ఇమ్మడి గోపి ముదిరాజ్ దారుణ హత్య కు ప్రేరేపించిన వారిని చట్ట ప్రకారం ప్రభుత్వం చొరవ తీసుకొని శిక్షించాలని మెపా ( ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ ప్రభుత్వం) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ లు అగ్రకుల పెత్తందారీ చిక్కుల్లో పడి బానిసలుగా ఉండకూడదని, ముదిరాజ్ లు వ్యక్తిగత కక్షలకు పోకూడదని ఇలాంటి సందర్భాల్లో సహనం పాటించాలని, ఎవరు ప్రేరేపించిన ఆలోచన చేయాలని ఏమైనా పగలు ప్రతీకారాలు ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలని, ప్రాణం విలువ ను పైసలతో,ఆస్తులతో కొనలేమని,ఇమ్మడి గోపి ముదిరాజ్ గతంలో ధర్పల్లి మండలం ఎంపీపి గా, ప్రస్తుతం ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడిగా పని చేసారని,ప్రస్తుతం వీరి భార్య హేమలత ముదిరాజ్ గౌరారం సర్పంచ్ గా పని చేస్తున్నారని ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న ఇమ్మడి గోపి ముదిరాజు ను కోల్పోవడం బాధాకరం అని అన్నారు.గోపి బిహేమలత ల ముగ్గురు సంతానంలో పెద్ద కుమారుడు లండన్ లో స్థిరపడగా,కుమార్తె వివాహమై కెనడాలో ఉంటున్నారు.చిన్న కుమారుడు బిటెక్ చదువుతున్నాడనీ, ఇంతటి విద్యావంతులు ఉన్న కుటుంబంలో ఇలాంటి దారుణం జరగడం బాధాకరం అని, ముదిరాజ్ లు ఇకనైనా మారండి! బానిస బతుకులు వీడండి ! విద్య ఉద్యోగాల్లో రాణించండి అని హితవు పలికారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# భారత్‌కు వస్తున్న షిప్పై దాడి..హోర్ముజ్ జలసంధి వద్ద రెండు మిసైల్తో ఇరాన్ అటాక్

## ఘోర రోడ్డు ప్రమాదం

**కొత్తూరు కు చెందిన ఇద్దరు యువకులు దుర్మరణం**

**నారాయణగూడ కాలనీ చెందిన సూరజ్,బిక్కి అనే యువకులు**

**మన దునియా,రంగారెడ్డి జిల్లా కొత్తూరు:మార్చి 12**



రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన యువకులకు పెద్ద షాపూర్ వయా మదనపల్లి లో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.మదనపల్లి సమీపంలో వేగంగా వచ్చిన ఒక గుర్తు తెలియని వాహనం బైక్‌ను బలంగా ఢీకొట్టి, వారిపై నుండి దూసుకెళ్లింది. ఈ భీభత్సమైన ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న సూరజ్, బిక్కి అనే ఇద్దరు యువకులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.మృతుల్లో సూరజ్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతుండగా, బిక్కి పిడజి లోని చిన్ను ఇంజనీరింగ్‌లో ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. చేతికి అందొచ్చిన కుమారులు కళ్లముందే విగతజీవులుగా పడి ఉండటంతో వారి కుటుంబాల్లో పెను విషాదం నెలకొంది.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు సిసిటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. గుర్తు తెలియని వాహనం అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కస్టమర్లను.. ఆదరించండి..

**అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**జోయాలుకాస్ షోరూమ్ ప్రారంబించిన మంత్రి**

**వరంగల్ కే గర్వ కారణం... జోయాలుకాస్..**

**పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని ,నాగరాజు..**

**మన దునియా,హన్మకొండ,మార్చి 12**




జోయాలుకాస్ కు వచ్చే కస్టమర్లను ఆదరించి అభిమానించాలని, వెరైటీ నగలతో జోయాలుకాస్ కు మరింత పేరు రావాలని రాష్ట్ర అటవి పర్యావరణ దేవదాయశాఖ మంత్రి కొండ సురేఖఅన్నారు. గురువారము హనుమకొండ నగరంలోని నక్కలగుట్టలో జోయాలుకాస్ జ్యువలరీ షోరూమ్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు లతో కలిసి ప్రారంభించారు.. షో రూమ్ లో అబ్బురపరిచే వెరైటి లను చూసి ఆమె షాపు నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రపంచం లోనే అతిపెద్ద జువెలరీ జో య లూకాస్ అని వరంగల్ నగరంలో రెండవ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. షోరూంకు వచ్చే కస్టమర్లను అభిమానించాలని, అలాగే వారికి డిస్కౌంట్లు ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. ఇలాంటి పెద్ద సంస్థలు రావడం వల్ల వరంగల్ మరింత అభివృద్ధి చెందుతుందని, వరంగల్ నగరంలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటి మిస్ అంతర స్వర్ణఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ థామస్ మాథ్యూ, సి ఓ ఓ హేన్రి జార్జ్, మార్కెటింగ్ హెడ్ అనిష్ వర్గీస్, రిటైల్ హెడ్ రాజేష్ కృష్ణన్, కాంగ్రెస్ నాయకులు, సిబ్బంది, కస్టమర్లు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల నిరీక్షణకు తెర

**కొత్తగూడకు డిగ్రీ కళాశాల భవనం మంజూరు!**

**మన దునియా,మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ:మార్చి12**



మహబూబాబాద్ జిల్లా (కొత్తగూడ) ఏజెన్సీ ప్రాంత విద్యార్థుల దశాబ్దాల కల నెరవేరింది. మారుమూల ప్రాంతాల విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం కాకూడదనే లక్ష్యంతో మంత్రి సీతక్క గారు ప్రత్యేక చొరవ చూపి, ?5 కోట్ల నిధులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని మంజూరు చేయించారు. మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు కిలోమీటర్ల మేర ప్రయాణం చేస్తూ పడుతున్న ఇబ్బందులకు ఇక స్వస్తి పలకనున్నారు.ఆర్థిక స్థోమత లేక, కార్పొరేట్ విద్యను అందుకోలేక చదువు మధ్యలోనే ఆపేస్తున్న నిరుపేద విద్యార్థులకు ఈ కళాశాల ఒక గొప్ప అవకాశంగా మారనుంది.భవనం మంజూరైన వార్త తెలియగానే కొత్తగూడ మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు, యువత భారీ ఎత్తున తరలివచ్చి మంత్రి సీతక్క గారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.?"మంత్రి సీతక్క గారి చొరవతో ఏజెన్సీ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది పడింది. ఉన్నత విద్యను పేదలకు చేరువ చేయడమే లక్ష్యంగా మండలం ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళ్తోందని వజ్జ సారయ్య, మండల పార్టీ అధ్యక్షుడు. అన్నారు".

**విద్యా రంగంలో కొత్త వెలుగులు:**

మారుమూల అటవీ ప్రాంతాల్లో సైతం విద్యార్థులు రాణించాలనే మంత్రి సీతక్క ఆశయానికి ఈ నిధుల మంజూరు నిదర్శనమని స్థానిక నేతలు కొనియాడారు. ఈ భవన నిర్మాణంతో కొత్తగూడ ప్రాంతం విద్యా హబ్‌గా మారుతుందని విద్యార్థి లోకం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా నాయకురాలు శ్రీ కుంజ కుసుమాంజలి-సూర్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్లా నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరనేని వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్,కాంగ్రెస్ పార్టీ కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కర్ర జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజం సారంగం,కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, మల్లెల రణధీర్, పాల్గొన్నారు.

## భారత్‌కు వస్తున్న షిప్పై దాడి..హోర్ముజ్ జలసంధి వద్ద రెండు మిసైల్తో ఇరాన్ అటాక్

**యూఏఈ నుంచి గుజరాత్కు వస్తున్న థాయ్ నౌక 'మయూరీ నారీ'**

**హోర్ముజ్ జలసంధి వద్ద రెండు మిసైల్తో ఇరాన్ అటాక్**

**ఇంజిన్ రూమ్లో మంటలు.. ముగ్గురు గల్లంతు**

**20 మంది సిబ్బందిని రక్షించిన ఒమన్ నేవీ**

**హోర్ముజ్ దాటాలంటే పర్మిషన్ తప్పనిసరి: ఐఆర్జీసీ నేవీ కమాండర్ అలీరెజా**

**షిప్పై దాడికి భారత్ తీవ్ర నిరసన.. ఆమోదనీయం కాదని ప్రకటన**

**గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ లాంటి కంపెనీలపై దాడులు చేస్తామన్న ఇరాన్**

**అమెరికా, ఇజ్రాయెల్ బ్యాంకులు, ఆర్థిక సంస్థలనూ పేల్చేస్తామని వార్నింగ్**

**హోర్ముజ్లో ఇరాన్ సీ మైన్లు.. ప్రపంచ దేశాల ఆందోళన**

**మన దునియా,ఇంటర్నేషనల్ డెస్క్,హైదరాబాద్:మార్చి12**

దుబాయ్, న్యూఢిల్లీ: భారత్కు వస్తున్న సరుకు రవాణా నౌకపై హోర్ముజ్ జలసంధిలో మిసైల్తో ఇరాన్ అటాక్ చేసింది. ఈ దాడిలో ముగ్గురు షిప్ సిబ్బంది గల్లంతయ్యారు. మిగతా 20 మందిని ఒమన్ నేవీ కాపాడింది. బుధవారం ఉదయం థాయ్లాండ్కు చెందిన 'మయూరీ నారీ' నౌక యూఏఈ లోని ఖలీఫా పోర్టు నుంచి బయలుదేరి గుజరాత్‌లోని కాండ్లా పోర్టుకు వస్తుండగా హోర్ముజ్జలసంధి వద్ద ఈ అటాక్ జరిగింది. మిసైల్స్ నౌక వెనుక భాగంలోని ఇంజిన్ రూమ్కు తగలడంతో మంటలు చెలరేగాయి. దీంతో భారీగా పొగలు కమ్ముకున్నాయి. ప్రమాద సమయంలో నౌకలో 23 మంది సిబ్బంది ఉన్నారు. పేలుడు జరిగిన వెంటనే కెప్టెన్ ఆదేశంతో 20 మంది లైఫ్ జాకెట్లతో సముద్రంలోకి దూకారు. ఈ సమాచారం అందుకున్న ఒమన్నేవీ కొద్దిసేపట్లోనే అక్కడికి చేరుకొని 20 మందిని సురక్షితంగా ఒమన్‌లోని ఖాసబ్ పట్టణానికి చేర్చింది. దాడి సమయంలో ఇంజిన్ రూమ్‌లో ముగ్గురు సిబ్బంది ఉన్నారని.. వారి సమాచారం తెలియడం లేదని మిగతా సిబ్బంది తెలిపారు. వారి కోసం ఒమన్ నేవీ గాలిస్తున్నది. 178 మీటర్ల పొడవైన ఈ నౌక కెపాసిటీ 30 వేల టన్నులు. దాడి జరిగిన సమయంలో నౌకలో సరుకు ఏమీ లేదు.ఈ ఘటనపై థాయ్ నేవీ వెంటనే స్పందించింది. బహ్రెయిన్‌లోని కంబైన్డ్ మారిటైమ్ ఫోర్సెస్, యూఏఈ, ఒమన్, బహ్రెయిన్‌లోని థాయ్ రాయబారులతో కోఆర్డినేషన్ చేస్తున్నట్టు తెలిపింది. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 13 నౌకలు దాడులకు గురయ్యాయి. హోర్ముజ్ మీదుగా వెళ్లే నౌకలు తమ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాలని ఐఆర్జీసీ నేవీ కమాండర్ అలీరెజా తంగ్ స్రీ అన్నారు. నౌక తమ హెచ్చరికలను పట్టించుకోకపోవడంతోనే అటాక్ చేసినట్టు చెప్పారు. బుధవారం హోర్ముజ్లో మూడు నౌకలపై దాడులు జరగ్గా అందులో మయూరీ నారీ ఒకటి. హోర్ముజ్ జలసంధిలో పరిస్థితి రోజురోజుకూ ఉద్రిక్తంగా మారుతున్నది. భారత్‌కు వస్తున్న థాయ్ కార్గో నౌక 'మయూరీ నారీ'పై ఇరాన్ దాడి చేయడాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. 'వాణిజ్య నౌకలను సైనిక దాడులకు గురిచేయడం భారత్‌కు ఆమోదయోగ్యం కాదు. వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడం, అమాయక సిబ్బంది ప్రాణాలకు ముప్పుకలిగించడం, నౌకా వాణిజ్య స్వేచ్ఛకు అడ్డంకి కలిగించడం తక్షణమే ఆపాలి' అని భారత్ స్పష్టం చేసింది. పశ్చిమాసియా ఘర్షణతో వాణిజ్య నౌకలపై దాడులు ఆందోళనకరంగా పెరుగుతున్నాయని తెలిపింది. అలాగే పశ్చిమాసియా ఘర్షణలో ఇప్పటికే ఇద్దరు భారత పౌరులు మృతిచెందారని.. మరొకరు ఆచూకీ తెలియకుండా పోయారని పేర్కొంది.

గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ పై దాడి చేస్తాం

కొద్ది రోజులుగా గల్ఫ్‌ని చమురు క్షేత్రాలు, డిపోలు, రిఫైనరీలపై దాడుల చేస్తున్న ఇరాన్ ఇప్పుడు యుద్ధాన్ని మరో స్థాయికి తీసుకువెళ్తున్నది. గల్ఫ్ దేశాల్లో ఉన్న అమెరికా, ఇజ్రాయెల్కు చెందిన టెక్కంపెనీలు, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు టార్గెట్గా దాడులు చేస్తామని తాజాగా ప్రకటించింది. గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి కంపెనీలపై మిసైల్స్, డ్రోన్లు ప్రయోగిస్తామని వార్నింగ్ ఇచ్చింది. సైనిక దాడులు మాత్రమే కాదని.. అమెరికా ఆర్థిక, టెక్నాలజీ ప్రయోజనాలను కూడా నాశనం చేస్తామని తెలిపింది. ఇందుకు సంబంధించిన ఇరాన్ నిఘా సంస్థతో సంబంధం ఉన్న తస్నీమ్ న్యూస్ ఏజెన్సీ ఒక లిస్టు కూడా విడుదల చేయడం గమనార్హం. అందులో గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఐబీఎం, ఒరాకిల్ తదితర కంపెనీల ఆఫీసులు, డేటా సెంటర్లు ఉన్నాయి. వీటిలో కొన్ని ఇజ్రాయెల్ నగరాల్లో, గల్ఫ్ దేశాల్లో ఉన్నాయి. ఇరాన్ సైనిక కమాండ్ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ "మీరు మా బ్యాంకులపై దాడి చేశారు. ఇప్పుడు మీ సంస్థలపై మేం దాడులు చేస్తం..




గల్ఫ్ ప్రాంతంలో ఉన్న బ్యాంకులకు సామాన్య ప్రజలు కిలోమీటర్ దూరం ఉండండి" అని హెచ్చరించారు. ఈ సంస్థలు పశ్చిమాసియాలో పెద్ద స్థాయిలో వ్యాపారం చేస్తున్నాయి. గూగుల్‌కు దుబాయ్‌లో రీజనల్ ఆఫీసు ఉంది. మైక్రోసాఫ్ట్ కు ఇజ్రాయెల్, అబుదాబీలో ఆఫీసులున్నాయి. అమెజాన్ వెబ్ సర్వీసెస్ యూఏఈ, బహ్రెయిన్‌లలో భారీ డేటా సెంటర్లు నిర్వహిస్తున్నది.ఇక నుంచి పశ్చిమాసియాలోని అమెరికా, ఇజ్రాయెల్ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, టెక్నాలజీ కంపెనీలు లక్ష్యంగా దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. దీంతో యూఏఈ, సౌదీ అరేబియా, బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాలకు కొత్త సమస్యలు రానున్నాయి. ఇరాన్ యుద్ధం బుధవారం నాటికి 12 రోజుకు చేరుకుంది. టెహ్రాన్, దక్షిణ లెబనాన్, బీరుట్ పై ఇజ్రాయెల్ ఎయిర్ స్ట్రైక్స్ కొనసాగించింది. తమ దేశంలో దాదాపు 10 వేల పౌర ఆవాసాలపై దాడులు జరిగినట్టు ఇరాన్ ప్రకటించింది. ఇప్పటివరకు 1,300 మందికి పైగా మృతిచెందారని తెలిపింది. ఇజ్రాయెల్ దాడుల్లో లెబనాన్‌లో బుధవారం ఒక్క రోజే 14 మంది మరణించగా మొత్తం 500 మందికి పైగా చనిపోయారు. దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు లక్ష్యంగా ఇరాన్ రెండు డ్రోన్లు ప్రయోగించింది. పేలుళ్లలో నలుగురు గాయపడ్డారు, అయినా ఫ్లైట్ సర్వీసులు కొనసాగాయి. తమపై 26 డ్రోన్లు ప్రయోగించినట్టు యూఏఈ తెలిపింది. మరోవైపు పొరుగు దేశాలపై ఇరాన్ దాడులు వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ తరపున ఐక్యరాజ్య సమితి(యూఎన్) భద్రతా మండలి ఒక తీర్మానంపై ఓటింగ్ నిర్వహించింది.

శత్రువులు లొంగితేనే యుద్ధం ఆగుతది: ఐఆర్జీసీ

అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా పెద్ద ఎత్తున దాడులు చేపట్టినట్టు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్(ఐఆర్జీసీ) ప్రకటించింది. ఖొర్రంషాహర్ వంటి లాంగ్ డిస్టెన్స్ బాలిస్టిక్ మిసైల్స్ ను కూడా ఈ దాడుల్లో వినియోగించినట్టు తెలిపింది. ఇజ్రాయెల్ లోని టెల్ అవీవ్, హైఫా, వెస్ట్ జెరూసలేం.. గల్ఫ్ దేశాల్లోని అమెరికా బేస్ లు, ఆస్తులు లక్ష్యంగా ఈ ఎటాక్స్ చేసినట్టు చెప్పింది. బహ్రెయిన్‌లోని మనామా, ఇరాక్‌లోని ఎర్బిల్ లోని అమెరికా బేస్లపై దాడులు చేసినట్టు పేర్కొంది. 'శత్రువు పూర్తిగా లొంగిపోయిన తర్వాత మాత్రమే యుద్ధం ఆగుతుంది'అని ప్రకటించింది.

దుబాయ్ ఎయిర్‌పోర్ట్ వద్ద ఇరాన్ డ్రోన్ల దాడి ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఇరాన్ బుధవారం రెండు డ్రోన్ బాంబులతో దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో ఒక భారతీయుడితో సహా మొత్తం నలుగురు గాయపడ్డారు. "దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పరిసరాల్లో ఇరాన్ రెండు డ్రోన్ బాంబులతో దాడులు జరిపింది. ఈ దాడిలో ఇద్దరు ఘనా పౌరులు, ఒక బంగ్లాదేశీకి గాయాలయ్యాయి. అలాగే, ఒక ఇండియన్ కూడా స్వల్పంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఎయిర్‌పోర్టులో విమాన రాకపోకలు యథావిధిగా కొనసాగుతున్నాయి" అని దుబాయ్ మీడియా ఆఫీస్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇరాన్ ప్రయోగించిన అనేక డ్రోన్ బాంబులను తాము అడ్డుకున్నామని సౌదీ అరేబియాతో పాటు పలు దేశాలు పేర్కొన్నాయి.


ఐఆర్జీసీని ఉగ్రసంస్థగా ప్రకటించాలి:

ఇజ్రాయెల్ ఇరాన్ కనుసన్నల్లో నడిచే ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ను 'అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ'గా ప్రకటించాలని ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం భద్రతా మండలికి అధ్యక్షుడిగా ఉన్న అమెరికా రాయబారి మైక్ వాల్ట్జ్ కు ఆయన బుధవారం లేఖ రాశారు. ఇరాన్ చేసిన దాడుల్లో తమ దేశానికి చెందిన 13 మంది అమాయక జనం ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే యూరోపియన్ యూనియన్ ఈ ఏడాది జనవరి 29నే ఐఆర్జీసీని ఉగ్రవాద సంస్థగా తేల్చేసిందని తెలిపారు.

## తిరుపతి దర్శనం పేరిట విశ్రాంత ఉద్యోగిని మోసం చేసిన పూజారి.

**మన దునియా,తిరుపతి:మార్చి 12**

తిరుపతి టిక్కెట్లు బుక్ చేస్తానని ఫోన్ తీసుకుని రూ.18.46 లక్షలు బదిలీ చేసుకున్న పూజారి కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఓద్వారం గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రతి రోజు దర్శనానికి వెళ్తున్న ఒక విశ్రాంత ఉద్యోగితో పరిచయం ఏర్పరచుకున్న సాయి తరుణ్ అనే ఆలయ పూజారి తిరుపతి దర్శనం, ట్రైన్ టిక్కెట్లు బుక్ చేస్తానని బాధితుడి ఫోన్ తీసుకుని, పాస్వర్డ్ తెలుసుకుని, మేసేజీలు రాకుండా చేసిన సాయి తరుణ్ తిరుపతి దర్శనం టికెట్ల పేరుతో ప్రతిరోజూ ఫోన్ తీసుకుని, బాధితుడి ఖాతా నుండి 30 విడతల్లో రూ.18.46 లక్షల రూపాయలను దామెర హరీష్ అనే వ్యక్తికి పంపిన పూజారి డబ్బులు అవసరమయ్యి బ్యాంకుకు వెళ్లగా, అకౌంట్లో డబ్బులు లేవని అధికారులు చెప్పడంతో స్టేట్మెంట్ తీసి చూడగా, రోజు ఉదయం 9 గంటల లోపు రూ.99,999 బదిలీ అయినట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించిన బాధితుడు హరీష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, పరారీలో ఉన్న పూజారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేస్తున్న పోలీసులు.



# అవకాశాలు లేని చోట కొత్త వనరులను సృష్టించడమే నా అంతిమ లక్ష్యం.







- **20 సంవత్సరాల కల నెరవేరింది.**
- **ఎవరూ లేని వారికి ప్రజా ప్రభుత్వం అండగా పెద్ద దిక్కుగా ఉంటుంది.**
- **జిల్లా అభివృద్ధికి ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం**
- **మన దునియా,ఏటూరు నాగారం**

**ములుగు జిల్లా: మార్చి 12**


రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.అవకాశాలు లేని చోట నూతన వనరులను కల్పించడమే నా అంతిమ లక్ష్యమని, భోజనం లేని వారికి భోజనం పెట్టడం, నీడ లేని చోట చెట్టు పెట్టడం, ఇల్లు లేనివారికి ఇల్లు సౌకర్యం కల్పించడంలో వచ్చే ఆనందం మాటల్లో చెప్పలేనిదని గుర్రాల బావి గ్రామంలో 20 సంవత్సరాల నెరవేరిందని, ఎవరూ లేని వారికి ప్రజా ప్రభుత్వం పెద్దదిక్కుగా అండగా ఉంటుందని, జిల్లా అభివృద్ధికి ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలకు పూర్తి సహకారం అందిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ఏటూరు నాగారం మండలం గుర్రాల బావి గ్రామంలో హైదరాబాద్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఏర్పాటుచేసిన కంటైనర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ వనరులు మరియు అవకాశాలు లేని చోట కొత్త సౌకర్యాలను సృష్టించడమే తమ అంతిమ లక్ష్యామని పేర్కొన్నారు.అటవీ ప్రాంతాల్లో శాశ్వత భవనాల నిర్మాణానికి అనుమతులు లేని చోట, ప్రత్యామ్నాయంగా కంటైనర్ స్కూళ్లు, హాస్పిటళ్లు మరియు అంగన్‌వాడీలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇక్కడ ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్న వారు 25 సంవత్సరాల క్రితం ఛత్తీస్‌గఢ్‌లోని సల్వాజుడుం ఘర్షణల వల్ల వలస వచ్చిన వారని, వారికి కనీస విద్య, విద్యుత్, నీటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సహకరించిన ఈసీఐఎల్ , సంతోష్ రామస్వామి వారి బృందాన్ని ఏర్పాటుకు కృషి చేసిన కలెక్టర్, ఎస్పీ, విద్యాశాఖ అధికారును, స్థానిక యువతను మంత్రి సీతక్క అభినందించారు. గతంలో శిథిలావస్థలో ఉన్న భవనాలు లేదా చెట్ల కింద చదువుకునే పిల్లలకు, ఇప్పుడు సురక్షితమైన వాతావరణం కల్పించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ధనికులకు అందరూ స్నేహితులు ఉంటారు, కానీ పేదవారికి ప్రభుత్వమే అసలైన చుట్టంగా వారికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. సేవా దృక్పథం ఉన్న అధికారులు ఉంటే సమాజంలో పేదరికం తగ్గి, అందరూ సమానంగా బతికే అవకాశం ఉంటుందని తెలిపారు. సరైన అవకాశాలు సౌకర్యాలు కల్పిస్తే ఎవరైనా ఉన్నత స్థాయికి ఎదుగుతారని, గతంలో తాము ఏర్పాటు చేసిన స్కూల్ విద్యార్థులు ఇప్పుడు ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నారని ఉదాహరణగా చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంతం లో ప్రభుత్వ పాఠశాల మంజూరు అయినప్పటికీ కొన్ని కారణాల వలన నిర్మాణం కాలేదని ఇక్కడి విద్యార్థులకు పాఠశాల ఉండాలని ఉద్దేశంతో కంటైనర్ పాఠశాల ఏర్పాటు చేస్తే బాగుంటుంది అనే సదుద్దేశంతో హైదరాబాద్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ వారి సహకారంతో పాఠశాల ఏర్పాటు చేశామని తెలిపారు. సహకారం అందించిన సంస్థను కలెక్టర్ అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్, ఏటూరు నాగారం ఏ ఎస్ పి, గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, డీఈవో సిద్దార్థ రెడ్డి,ఈసీఐఎల్ సంస్థ బృందం, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్-ఎస్ సెక్షన్ విధింపు: జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపిఎస్

**పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని జిల్లా ఎస్పీ వెల్లడి**

**మన దునియా,కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా:మార్చి 12**

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిర్వహించనున్న పదవ తరగతి (ఎస్ఎస్‌సి) వార్షిక పరీక్షల నేపథ్యంలో పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లాలోని పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతలు పరిరక్షించేందుకు జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ ఎస్ ఎస్--2023) సెక్షన్ 163 అమలులో ఉంటుందని తెలిపారు.ఈ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని 38 పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటాన్ని నిషేధించారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు తెలిపారు.ఈ ఆంక్షలు మార్చి 14, 2026 నుండి ఏప్రిల్ 16, 2026 వరకు పరీక్షలు జరిగే ప్రతి రోజూ ఉదయం 07:00 గంటల నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు అమలులో ఉంటాయి. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో కర్రలు, రాళ్లు, ఆయుధాలు లేదా ఇతర ప్రమాదకరమైన వస్తువులు తీసుకురావడం నేరంగా పరిగణించబడుతుంది. పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లు తప్పనిసరిగా మూసివేయాలని ఆదేశించారు.విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# రెండవ పెళ్ళికి సిద్ధమవుతున్న మాజీ మంత్రి మల్లారెడ్డి..!

**మన దునియా,హైదరాబాద్: మార్చి 12**

మాజీ మంత్రి మల్లారెడ్డి ఇంట రేపటి నుంచి పెళ్లి భాజాలు మోగబోతున్నాయి. ఐదు రోజుల పెళ్లి వేడుకలకు సత్యనారాయణస్వామి వ్రతంతో శ్రీకారం చుట్టబోతున్నారు. మార్చి 19న గ్రాండ్‌గా పెళ్లి జరగబోతోంది. అయితే.. ఈ పెళ్లి.. మల్లారెడ్డి కొడుకుదో.. కూతురుదో.. మనవళ్లు, మనవరాళ్లదో అనుకునేరు.. కాదండోయ్... స్వయంగా మల్లారెడ్డే మళ్లీ పెళ్లి చేసుకోబోతున్నారు.. అందుకే.. తమ పెళ్లికి రారండోయ్.. అంటూ పెళ్లి వేడుకకు అతిరథ మహారథులను ఆహ్వానించడం ఆసక్తి కలిగిస్తోంది..! తన జీవిత భాగస్వామి కల్పనతో 50 ఏళ్ల దాంపత్య బంధాన్ని గుర్తు చేసుకుంటూ.. ఆమెను మరోసారి సంప్రదాయబద్ధంగా వివాహమాడుతున్నారు. మార్చి 19వ తేదీన జరిగే గోల్డెన్ జూబ్లీ మ్యారేజ్ వేడుకలో భాగంగా.. కొత్త పెళ్లిని తలపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సత్యనారాయణ వ్రతం, హల్దీ, సంగీత్ సహా అన్ని కార్యక్రమాలతో ధూమ్ ధాం సందడి చేయబోతున్నారు..! గురువారం నుంచి మల్లారెడ్డి ఇంట్లో ప్రత్యేక పెళ్లి కార్యక్రమాలు షురూ కాబోతున్నాయి.




## సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో ఫేక్ డాక్టర్..

**పేషెంట్ కు మత్తు ఇంజక్షన్ ఇచ్చి పది తులాల బంగారంతో పరార్**

**మన దునియా,హైదరాబాద్: మార్చి12**




హైదరాబాద్:సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో నకిలీ డాక్టర్ హల్ చల్ చేసింది. పేషెంట్ కు ట్రీట్మెంట్ ఇవ్వలంటూ రూంలోకి వచ్చిన యాప్రాన్ వెసుకున్న ఓ మహిళ..వారి కుటుంబీకులందరిని బయటకు పంపి,పేషేంట్ కు స్పృహ లేకుండా చెసి పది తులాల బంగారం తో ఉడాయించింది. దీంతో విషయం గమనించిన పేషేంట్ బంధువులు ఆసుపత్రి యజమన్యనికి ఫిర్యాదు చెయగా..వచ్చిందేవరో తమకు తెలియదని చెప్పారు యాజమాన్యం.హాస్పిటల్ యాజమాన్యం సమాధానంతో షాక్ కి గురైన పేషెంట్ బంధువులు మార్కెట్ పోలీసులకు ఫిర్యాదు చెశారు. ఓల్డ్ బోయిన్ పల్లికి చెందిన సుధరాణి అనే మహిళ అనార్యోగంతొ ఆసుపత్రిలో చెరింది.డిశ్చార్జ్ చెసె సమయంలో ..సుధరాణి ఉన్న గదిలోకి ఓ మహిళ యాప్రాన్ వెసుకోని వచ్చింది. పేషెంట్ బంధువులను బయటకు వెళ్ళమంటూ సూచించడంతో వారంత బయటకు వెళ్లారుయాప్రాన్ వెసుకోని వచ్చిన మహిళ బయటకు వెళ్ళిన కోద్ది సమయనికి లోపలికి వెళ్ళి చెడగా..సుధరాణి స్పృహ కోల్పోయి ఉంది. వెంటనే యశోద ఆసుపత్రి యజమాన్యంకు ఈ విషయం తెలియజేశారు బంధువులు.పేషెంట్ రూంలోకి వచింది ఎవరో తమకు తెలియదంటూ సమాధానం ఇవ్వడంతో.. చేసేదేమిలేక వెంటనే మార్కెట్ పోలీసులకు ఫిర్యాదు చెశారు.అయితే యాప్రాన్ లో వచ్చిన మహిళ,నర్సింగ్ స్టాఫ్ రూంలోకి వెళ్ళి రావడం,అక్కడ సీసీ ఫుటేజ్ లో ఉండడంతో తెలిసిన వారి పనా,లేక మరేవరైన వచ్చారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చెస్తున్నారు. పది తులాల బంగారం పోయిందంటూ ఫిర్యాదులో బంధువులు పెర్కోన్నారు.

## అంతర్ జిల్లా కరెంట్ మోటార్ల దొంగల ముఠా అరెస్ట్

**71 కరెంట్ మోటార్లు,రెండు వాహనాలు స్వాధీనం**

**మన దునియా,వరంగల్ జిల్లా: మార్చి12**

వ్యవసాయ బావులు, కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను వరంగల్ సిసిఎస్ పోలీసులు కమలాపూర్ పోలీసులతో కలిసి అరెస్ట్ చేశారు. ఈ కేసులో 07 మంది నిందితులను పట్టుకుని,వారి వద్ద నుంచి రూ.6,60,000 విలువ గల 71 కరెంట్ మోటార్లు, దొంగతనాలకు ఉపయోగించిన ఒక ఆటో ట్రాలీ,ఒక కారు, 3 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టైన నిందితులు

సిరిగిరి ప్రసాద్ (26) -- తారకరామా కాలనీ, ఓదెల గ్రామం,పెద్దపల్లి జిల్లా

మోతే రాజు (25) -- భగత్ సింగ్ నగర్,చున్నంబట్టి కాలనీ, మంచిర్యాల

టేకు నవీన్ -- ప్రగతి నగర్, ఎన్టిపిసి,గోదావరిఖని

మోటం తిరుపతి -- గాంధీ నగర్, మంచిర్యాల టౌన్

వారణాసి లక్ష్మణ్ (26) -- ఎన్టీఆర్ నగర్,మంచిర్యాల

మోటం నరేష్ (25) -- గాంధీనగర్, మంచిర్యాల

వస్తం భీమేష్ (28) -- భగత్ సింగ్ నగర్,మంచిర్యాల

దొంగతనాలకు పాల్పడిన విధానం

పోలీసుల విచారణలో నిందితులు మద్యం సేవనానికి అలవాటు పడి తమ జల్సాల కోసం సులభంగా డబ్బు సంపాదించేందుకు వ్యవసాయ బావులు మరియు కాల్వలకు అమర్చిన కరెంట్ మోటార్లను దొంగిలించి అమ్ముకుంటూ వచ్చినట్లు వెల్లడైంది.

గత నేర చరిత్ర

నిందితులు గతంలో కూడా కరీంనగర్,రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైర్లు దొంగిలించిన కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. మొత్తం 71 మోటార్ల దొంగతనం దర్యాప్తులో భాగంగా వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కమలాపూర్,దామెర పోలీస్ స్టేషన్ల పరిధిలో 34 మోటార్లు,కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని కేశవపట్నం,సైదాపూర్, ఇల్లంతకుంట ప్రాంతాల్లో 36 మోటార్లు,భూపాలపల్లి జిల్లా రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ దొంగిలించినట్లు తేలింది.

ప్రత్యేక బృందాల దర్యాప్తు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్,ఆదేశాల మేరకు సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత , ఏసీపిలు పీ.సదయ్య,ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి శాస్త్రీయ,సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేపట్టారు. వంగపెల్లి క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో నిందితులు ఆటో ట్రాలీ మరియు కారులో వస్తుండగా పోలీసులు అడ్డుకుని పట్టుకున్నారు.నిందితులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు పరకాల ప్రాంతంలోని ఒక ఇంటిలో దాచిపెట్టిన మరికొన్ని మోటార్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.పోలీసులకు అభినందనలు ఈ కేసును ఛేదించిన సిసిఎస్ ఇన్స్పెక్టర్లు ఎ.రాఘవేందర్,కె. రామకృష్ణ, కమలాపూర్ ఇన్స్పెక్టర్ నవీన్,ఐటి కోర్ టీమ్ ఎఎఓ మొహమ్మద్ సల్మాన్ పాషా,ఎస్ ఐ శ్రీనివాస రాజు,హెడ్ కానిస్టేబుళ్లు నసీమ్ హమ్మెద్,కె.మహేశ్వర్,వి. జంపయ్య,కానిస్టేబుళ్లు విశ్వేశ్వర్, వంశీ,వినోద్,కమలాపూర్ ఎస్.ఐ దిలీప్ మరియు సిబ్బందిని సెంట్రల్ జోన్ డీసీపీ అభినందించారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## తెలంగాణలో ఈ నెల 16 నుంచి ఒంటిపూట బడి!


**మన దునియా,హైదరాబాద్:మార్చి 12**



తెలంగాణలో భానుడు ఉగ్రరూపం దాల్చుతున్నా డు. పలు జిల్లాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి రెండో వారం నుంచి సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఉదయం 8 నుంచే ఎండ తీవ్రత పెరుగుతోంది. ఉదయం 10 గంటల తర్వాత హైదరాబాద్ సహా వివిధ జిల్లా కేంద్రాల్లోని రహదారులపై జన సంచారం తగ్గుతోంది. ఓ వైపు ఎండ వేడి, మరో వైపు తీవ్రమైన ఉక్కపోత తో ప్రజలు అల్లాడిపోతు న్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఎండ తీవ్రత పెరుగుతున్నందున ఈనెల 16 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించ నున్నట్లు అధికారులు ప్రకటించారు.తెలంగాణలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 16వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. ప్రస్తుత విద్యా సంవత్సరం చివరి పని దినమైన ఏప్రిల్ 23వ తేదీ వరకుతరగతు లు నిర్వహించుకోవచ్చు నని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని స్కూళ్లు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంట ల వరకు పనిచేస్తాయని అన్నారు. ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్నం 12.30 గంటలకు మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు వెల్లడించారు. ప్రైవేటు పాఠశాలలు కూడా కచ్చితంగా ఒంటిపూట పనిచేయాల్సి ఉంటుందని విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. ఎవరికీ మినహాయింపు ఉండదని.. మధ్యాహ్నం తర్వాత స్కూళ్లు తెరిచి ఉండటానికి వీల్లేదని అధి కారులు స్పష్టం చేశారు.ఇక ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి.. వేసవి సెలవులపై కూడా తెలంగాణ విద్యా శాఖ కీలక ప్రకటన చేసింది. ఏప్రిల్ 23 స్కూళ్లకు చివరి పని దినం కాగా.. ఏప్రిల్ 24 నుంచి రాష్ట్రంలోని అన్ని గవర్నమెంట్, ప్రైవేటు స్కూళ్లకు ఎండాకాలం సెలవులు ప్రారంభం అవుతాయని తెలిపింది. 2026-27 విద్యా సంవత్స రానికి సంబంధించి జూన్ 12న తిరిగి తరగతులు పునఃప్రారంభం కానున్నట్లు విద్యా శాఖ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం రంజాన్ మాసం కొనసా గుతుండగా.. ఈనెల 19న రంజాన్ పండగ నిర్వహిం చుకోనున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని పాఠశాల సమయాల్లో మార్పులు చేస్తూ.. తెలంగాణ విద్యాశాఖ ఇప్పటికే నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ, ఎయిడెడ్ ఉర్దూ మీడియం స్కూళ్లలో టైమ్ టేబుల్ మార్చేసింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ఈ స్కూళ్లలో తరగతులు నడుస్తున్నాయి. ఈ టైమ్ టేబుల్ మార్చి 15 వరకు ఉండనుంది. ఆ తర్వాత ఈ స్కూళ్లలోనూ మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు

## నల్లగొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) తహసీల్దార్ అనిల్‌కు అరెస్ట్ వారెంట్..

**మన దునియా,నల్లగొండ జిల్లా: మార్చి 12**



TELANGANA HUMAN RIGHTS COMMISSION
GRUHAKALPA COMPLEX, MJ ROAD, HYDERABAD – 500001
Tel: 040 – 24601572

HRC.No. 2313/2025

WARRANT OF ARREST
(See Order XVI Rule 10 of CPC)

To
The Superintendent of Police,
Nalgonda District,
Telangana 508001.

Whereas, the Tahsildar, Tirumalagiri Sagar Mandal, has been duly issued repeated reminders and a conditional order dated 09.12.2025 to submit report before the Commission on 18.02.2026 at 11:00 AM, but has failed to submit report before the Commission on the said date and time.

You are hereby ordered to arrest and bring the said Tahsildar, Tirumalagiri Sagar Mandal, before this Commission on **13.04.2026** at **11:00 AM**. In the event of furnishing of sureties by the said individual to your satisfaction, no arrest is warranted.

You are further ordered to return this warrant on or before 13.04.2026 with an endorsement certifying the day on and the manner in which it has been executed, or the reason why it has not been executed.

Given under my hand and the seal of the Court.

Dated this, the 18th Day of February, 2026.

MEMBER (JUDICIAL)

ఓ భూ వివాదం కేసులో ఎమ్మార్వో అనిల్‌పై హెచ్చార్సీ సీరియస్..భూ వివాదంలో తహసీల్దార్ పక్షపాతంగా వ్యవహరించారంటూ హెచ్చార్సీని ఆశ్రయించిన బాధితుడు..బాధితుడి ఫిర్యాదుపై పూర్తి నివేదిక సమర్పించాలని గతంలోనే ఎమ్మార్వోను ఆదేశించిన హెచ్చార్సీ.. హెచ్చార్సీ ఆదేశాలను బేఖాతరు చేస్తూ నివేదిక సమర్పించని ఎమ్మార్వో అనిల్..ఎమ్మార్వో నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అరెస్ట్ వారెంట్ జారీ చేసిన కమిషన్.. ఎమ్మార్వోను అరెస్ట్ చేసి తమ ముందు ప్రవేశపెట్టాలని పోలీసులకు హెచ్చార్సీ కీలక ఆదేశం..

## కొత్తగూడకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు

### మంత్రి ధనసరి అనసూయ సీతక్కకు మండల ప్రజల కృతజ్ఞతలు

**మన దునియా,కొత్తగూడ:మార్చి12**

కొత్తగూడ కొత్తగూడ మండల ప్రజలకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న శుభవార్త అందింది. ఉమ్మడి కొత్తగూడ మండలంలోని విద్యార్థుల ఉన్నత విద్య కోసం కొత్తగూడలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ (సీతక్క) తెలిపారు. ఈ నిర్ణయంతో కొత్తగూడ మరియు గంగారం మండలల పరిసర గ్రామాల విద్యార్థులకు సమీపంలోనే ఉన్నత విద్య అందుబాటులోకి రానుంది.ఇప్పటి వరకు డిగ్రీ చదువుల కోసం విద్యార్థులు సమీప పట్టణాలు మరియు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. దీనివల్ల అనేక మంది విద్యార్థులు ఆర్థిక సమస్యలు, ప్రయాణ ఇబ్బందులు ఎదుర్కొనేవారు. లికొత్తగూడలోనే డిగ్రీ కళాశాల ఏర్పాటు కావడంతో విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది.గ్రామీణ ప్రాంతాల్లో విద్యా అవకాశాలను పెంపొందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు యువత విద్యాభివృద్ధి ద్వారా సమాజం ముందుకు సాగుతుందని ఆమె తెలిపారు. కొత్తగూడలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు మంచి దారులు తెరుచుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడలో డిగ్రీ కళాశాల మంజూరు కావడం మండల అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా వారు పేర్కొన్నారు. త్వరలోనే కళాశాల ఏర్పాటు ప్రక్రియలు ప్రారంభమవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన 27 మంది సభ్యులకు ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదును చెక్కుల రూపంలో అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**మన దునియా,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మార్చి 12**

ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన 27 మంది సభ్యులకు ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదును చెక్కుల రూపంలో అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వివిధ క్యాడర్లలో పనిచేసిన మావోయిస్ట్ సభ్యులకు మొత్తం 62,50,000/- (అరవై రెండు లక్షల యాభై వేలు) రూపాయల నగదును అందజేసిన ఎస్పీ రోహిత్ రాజ్, ఐపీఎస్ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ ఇటీవల కాలంలో జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన ఇద్దరు డివిసిఎమ్ లు, 11 మంది ఎసిఎమ్ లు, 14 మంది ప్లటూన్ సభ్యులు మొత్తం (27) మంది సభ్యులకు ఈ రోజు 62,50,000/- రూపాయల రివార్డ్ నగదును చెక్కుల రూపంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం ఓఎస్డ్ కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదులను వారి పునరావాసం కోసం అందజేయడం జరిగిందని తెలియజేసారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ నాయకులు అమాయకులైన ఆదివాసీలను బలవంతంగా తమ పార్టీలోకి చేర్చుకుని వారి



చేత చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయించారని తెలిపారు. లొంగిపోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు . లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా పోలీస్ శాఖ తరపున చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, ఆర్ ఐ ఆపరేషన్స్ రవి మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ వివాదానికి తెరపడింది?

**బి ఆర్ ఎస్ కు బిగ్ షాక్!**

**మన దునియా,హైదరాబాద్:మార్చి 12**

తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల అంశంలో ఇవ్వాళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవ హారానికి సంబంధించిన కేసులపై సుప్రీంకోర్టు విచా రణను ముగించడంతో, పార్టీ ఫిరాయింపు ఆరోప ణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు పెద్ద ఊరట లభించింది. స్పీకర్ ఇప్పటికే ఈ పిటిషన్లపై నిర్ణయం తీసుకుని తీర్పు వెలువరించిన నేపథ్యంలో, ఈ విషయంలో ఇకపై జోక్యం చేసుకునే అవసరం లేదని భావించిన సుప్రీం కోర్టు కేసును డిస్పోజ్ చేసింది. దీంతో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఈ రాజకీయ వివాదానికి తాత్కాలికంగా తెరపడిన ట్లైంది. ఈ కేసును సుప్రీం కోర్టులో జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా స్పీక ర్ తరపు న్యాయవాదులు కోర్టుకు వివరాలు సమర్పించారు. కోర్టు ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన పిటిషన్లపై పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించి స్పీకర్ ఇప్పటి కే తీర్పు ఇచ్చారని వారు తెలిపారు. స్పీకర్ నిర్ణయం వెలువడిన నేపథ్యంలో ఈ వ్యవహారం లో కోర్టు జోక్యం అవసరం లేదని ధర్మాసనం భావించింది. అందుకే ఈ కేసును ముగిస్తున్నట్టు ప్రకటించింది. అయితే స్పీకర్ ఇచ్చిన తీర్పు ప్రతులు తమకు ఇంకా అందలేదని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువచ్చా రు. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు, స్పీకర్ తన తీర్పు కాపీలను రెండు రోజుల్లో పిటిషనర్లకు అందించాలని ఆదేశించింది. అదేవిధంగా ఈ కేసుకు సంబంధించిన ఇతర పత్రాలు, అవసరమైన డాక్యుమెంట్లను ఐదు రోజుల లోపు అందజే యాలని కూడా స్పష్టం చేసింది. రాజ్యాంగబద్ధ మైన పదవిలో ఉన్న స్పీకర్ తీసుకున్న నిర్ణయంపై న్యాయస్థానం జోక్యం చేసుకునే పరిధి పరిమితంగా ఉంటుందని కూడా ధర్మాసనం అభిప్రాయపడింది. ఇదిలా ఉండగా, ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల అంశంపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



బుధవారం కీలక నిర్ణయం ప్రకటించారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి పార్టీ మారినట్లు నిరూపిం చే సరైన ఆధారాలు లేవని ఆయన స్పష్టం చేశారు. అందువల్ల ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లను ఆయన తిరస్కరించారు. దీంతో ఇప్పటివరకు పార్టీ మారారని ఆరోపణలు ఎదుర్కొన్న మొత్తం 10 మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చినట్లైంది. ఇప్పటికే ఈ కేసులో ఎనిమిది మంది ఎమ్మెల్యే లపై వచ్చిన పిటిషన్లను కూడా స్పీకర్ తిరస్కరిం చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మొత్తం పది పిటిషన్లపై స్పీకర్ తుది నిర్ణయం ప్రకటించ డంతో, అసెంబ్లీ పరిధిలో ఉన్న ఈ వివాదానికి ముగింపు పలికినట్లైంది. గతంలో సుప్రీంకోర్టు కూడా ఈ వ్యవహారంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు గడువు విధించింది. ఆ గడువు సమీపిస్తున్న నేపథ్యంలో స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించారు. మొత్తంగా చూస్తే, తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై నెలకొన్న వివాదంలో ప్రస్తుతం స్పీకర్ తీర్పు ఆధారంగా పరిస్థితి స్పష్టమైంది. సుప్రీంకోర్టు విచారణ ముగియడంతో, ఈ అంశం రాజకీయంగా కూడా కొత్త దశలోకి వెళ్లే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## అంబులెన్సులో బ్రెయిన్-డెడ్ మహిళ.. 'భారీ కుదుపు'తో తిరిగివచ్చిన ప్రాణం!

**మన దునియా,ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్ జిల్లా:మార్చి 12**

ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్ జిల్లాలో ఒక ఆశ్చర్యకరమైన ఘటన చోటుచేసుకుంది. బ్రెయిన్-డెడ్ అయినట్లు భావించి, ఆశలు వదులుకుని ఇంటికి తీసుకెళ్తున్న ఒక మహిళ, అంబులెన్స్ ప్రయాణంలో తగిలిన ఒక భారీ కుదుపు వల్ల తిరిగి స్పృహలోకి వచ్చింది.బాధితురాలు: పిలిభిత్ జిల్లాకు చెందిన బింజా కున్వర్. ఆమె స్థానిక జిల్లా కోర్టులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.

సంఘటన: ఫిబ్రవరి 22న ఇంట్లో పని చేసుకుంటుండగా ఆమె అకస్మాత్తుగా కింద పడిపోయారు. మెరుగైన చికిత్స కోసం బరేలీలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

పరిస్థితి: మూడు రోజుల పాటు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించినప్పటికీ, ఆమె కోలుకునే అవకాశాలు లేవని, బ్రెయిన్-డెడ్ అయిందని వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను ఇంటికి తీసుకువెళ్లాలని నిర్ణయించుకున్నారు.

అద్భుతం: ఫిబ్రవరి 24న అంబులెన్సులో ఇంటికి తీసుకెళ్తుండగా, బరేలీ-హరిద్వార్ జాతీయ రహదారిపై ఒక భారీ గుంత కారణంగా వాహనం గట్టిగా కుదుపునకు గురైంది. ఆ వెంటనే అపస్మారక స్థితిలో ఉన్న ఆమె ఒక్కసారిగా ఊపిరి తీసుకోవడం ప్రారంభించి, కళ్లు తెరిచారు.

ప్రస్తుత పరిస్థితి: వెంటనే ఆమెను తిరిగి ఆసుపత్రికి తరలించారు. ఆమె శరీరంలో విషపూరిత అంశాలు ఏవైనా ఉన్నాయేమో అని పరీక్షించిన వైద్యులు చికిత్స అందించారు. దాదాపు 12 రోజుల చికిత్స తర్వాత ఆమె ఇప్పుడు పూర్తిగా కోలుకున్నారు. ఈ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో మరియు స్థానికంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది.



# స్వదేశంలో అఫ్గనిస్థాన్‌తో.. ఆపై ఇంగ్లండ్ పర్యటన.. ఏడాదంతా క్రీడా వినోదమే..!



స్వదేశంలో పొట్టి ప్రపంచకప్‌ను ఒడిసిపట్టిన భారత జట్టు ఏడాదంతా బిజీబిజీగా గడపనుంది. ఐపీఎల్ (ఖూా 2026) ముగియడమే ఆలస్యం.. ఇంగ్లండ్ పర్యటనతో మొదలు.. తీరిక లేకుండా మ్యాచ్‌లు ఆడనుంది టీమిండియా. శ్రీలంకలో వరద బాధితుల సహాయార్థం నిధుల సమీకరణ కోసం పొట్టి సిరీస్‌లో భారత్ ఆడనుంది. ఐర్లాండ్, జింబాబ్వే.. యూఏఈ, బంగ్లాదేశ్ జట్లతో సిరీస్‌లు అంటూ మెన్ ఇన్ బ్లూ అభిమానులకు క్రికెట్ వినోదాన్ని పంచనుంది. ఈ క్రమంలోనే ఆసియా క్రీడలు వచ్చే వన్డే ప్రపంచకప్ సన్నద్ధతను కూడా బేరీజు వేసుకోనుంది. మరి.. వచ్చే 12 నెలల్లో ఏ జట్టుతో, ఏ ఫార్మాట్‌లో, ఎన్నేసి మ్యాచుల్లో భారత జట్టు తలపడనుందో చూద్దాం.మూడోసారి టీ20 వరల్డ్‌కప్ గెలుపొందిన భారత జట్టు.. ఐపీఎల్ అనంతరం విదేశీ, స్వదేశీ సిరీస్‌లతో అభిమానులను అలరించనుంది. 19వ సీజన్ ఐపీఎల్ ముగిశాక.. జూన్‌లో అఫ్గనిస్థాన్‌తో ఏకైక టెస్టు, మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా తలపడనుంది. ఆపై ఇంగ్లండ్ పర్యటనకు భారత బృందం వెళ్లనుంది. జూలై 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకూ వన్డే, టీ20 సిరీస్‌లో ఆతిథ్య జట్టుతో టీమిండియా మూడు వన్డేలు, ఐదు టీ20ల్లో అమీతుమీ తేల్చుకోనుంది. అనంతరం ఐర్లాండ్‌తో సిరీస్‌లో.. జూలై– ఆగస్టు మధ్య శ్రీలంకతో భారత జట్టు తలపడనుంది. ఆ దేశ బోర్డు అభ్యర్థన మేరకు వరద బాధితుల సహాయార్థం నిధుల సమీకరణ సిరీస్‌లో సూర్యకుమార్ సేన ఆడనుంది. నిరుడు నవంబర్‌లో దిత్వా తుఫాన్ లంకను అతలాకుతలం చేసి.. భారీగా ఆస్తి, ప్రాణ నష్టానికి కారణమైంది. ఆ విపత్తు సమయంలోనే నిత్యావసరాలు చేరవేసిన భారత ప్రభుత్వం.. ఇప్పుడు నిధుల సమీకరణకు క్రికెట్ మ్యాచ్‌లకు పచ్చజెండా ఊపింది.

బంగ్లాదేశ్‌తో వైట్ బాల్ సిరీస్

శ్రీలంకతో పొట్టి సిరీస్ ముగియగానే టీమిండియా -- అఫ్గనిస్థాన్ సిరీస్ ఉంటుంది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఇరుజట్ల మధ్య టీ20 సిరీస్ జరుగనుంది. అనంతరం బంగ్లాదేశ్‌తో ఆరు మ్యాచ్‌ల వైట్ బాల్ సిరీస్(మూడు వన్డేలు, మూడు టీ20లు)లో భారత్ తలపడనుంది. షెడ్యూల్ ప్రకారం నిరుడు ఆగస్టులో జరగాల్సిన ఈ సిరీస్ బంగ్లాలో అందోళనల నేపథ్యంలో వాయిదా పడింది. ప్రస్తుతం ఉస్మాన్ రెహమాన్ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం స్నేహ హస్తం చాటుతుండంతో బంగ్లాదేశ్‌కు జట్టును పంపేందుకు భారత ప్రభుత్వం అడ్డు చెప్పకపోవచ్చు. బంగ్లాతో సిరీస్ పూర్తవ్వంగానే .. కాస్త విరామం తీసుకొని జింబాబ్వే పర్యటనకు భారత జట్టు వెళ్లే అవకాశముంది. అయితే.. ఇప్పటికైతే షెడ్యూల్ ఇంకా ఖరారవ్వలేదు.ఈ ఏడాది ఆసియా క్రీడల కోసం భారత జట్టు సెప్టెంబర్‌లో జపాన్ వెళ్లనుంది. సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకూ జరిగే ఈ మెగా టోర్నీ జరుగనుంది. పొట్టి ఫార్మాట్లో నిర్వహించే ఈ మెగా టోర్నీలో నిరుడు స్వర్ణం గెలుపొందిన టీమిండియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగనుంది. ఆసియా క్రీడల తర్వాత న్యూజిలాండ్ గడ్డపై భారత బృందం అడుగు పెట్టనుంది. అక్టోబర్ 18 నుంచి ఆతిథ్య జట్టుతో ఐదు వన్డేలు, ఐదు టీ20ల్లో ఆడనుంది. వైట్ బాల్ సిరీస్ ముగిశాక ఇరుజట్లు రెండు టెస్టుల్లో తాడోపేడో తేల్చుకుంటాయి.

డిసెంబర్ తొలి వారంలో..

కివీస్‌తో టెస్టు సిరీస్ పూర్తయ్యాక.. డిసెంబర్ తొలివారంలో భారత జట్టు స్వదేశం రానుంది. సొంతగడ్డపై శ్రీలంకతో మూడేసి చొప్పున వన్డేలు, టీ20ల్లో తలపడుతుంది. లంకతో సిరీస్ ముగియడమే ఆలస్యం బోర్డర్ -- గవాస్కర్ ట్రోఫీ ఆస్ట్రేలియా జట్టు వాలిపోనుంది. వచ్చే ఏడాది జనవరి నుంచి ఫిబ్రవరి మధ్య.. టీమిండియా, ఆసీస్ మధ్య రసవత్తరంగా టెస్ట్ ఫైట్ జరుగనుంది. ఈ బిజీ క్రికెట్ షెడ్యూల్ పూర్తి కాగానే.. ఐపీఎల్ సందడి మొదలవ్వనుంది.

# గంభీర్, బుమ్రాపై ప్రత్యేక ప్రశంసలు కురిపించిన ధోనీ

ముంబై: 2026 టీ20 వరల్డ్‌కప్‌ను ఇండియా కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఆదివారం న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో సూర్యకుమార్ సేన 96 రన్స్ తేడాతో ఘన విజయాన్ని నమోదు చేసింది. టీ20 వరల్డ్‌కప్ టైటిల్‌ను మూడోసారి చేజిక్కించుకున్న టీమిండియా చరిత్రసృష్టించింది. అయితే 2007లో ఇండియాకు టీ20 వరల్డ్‌కప్ అందించిన మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ(మీూ ణష్త్రశీఅఱ).. ఇవాళ తన ఇన్‌స్టాగ్రామ్‌లో స్పందించారు. ప్రధాన కోచ్ గంభీర్‌తో పాటు బౌలర్ బుమ్రాపై ధోనీ తన మెసేజ్‌లో ప్రశంసలు కురిపించాడు. గంభీర్ తన కోచింగ్ నైపుణ్యంతో జట్టును విజయతీరాలకు తీసుకెళ్లినట్లు ధోనీ తన సందేశంలో పేర్కొన్నాడు. గంభీర్ తన బృందంతో అసాధారణ ప్రతిభను కనబరిచినట్లు తెలిపాడు. ఫైనల్లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకున్న జస్‌ప్రీత్ బుమ్రాను కూడా ధోనీ మెచ్చుకున్నాడు. బుమ్రా ఓ చాంపియన్ బౌలర్ అని తన మెసేజ్‌లో పేర్కొన్నాడు. బుమ్రా గురించి ఏమీ చెప్పకపోవడమే గొప్ప విషయమన్నాడు. భారత జట్టు అత్యద్భుతంగా రాణించిందని, అహ్మదాబాద్‌లో చరిత్ర సృష్టించారని, భారత బృందానికి, సపోర్ట్ స్టాఫ్‌కు తన మెసేజ్‌లో ధోనీ కంగ్రాట్స్ తెలిపాడు.అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో ఆదివారం రాత్రి న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ పోరులో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో మట్టికరిపించి ట్రోఫీని నిలబెట్టుకుంది టీమిండిచా. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్‌కు ఇది వరుసగా రెండో వరల్డ్ కప్ (2024 తర్వాత) కాగా స్వదేశంలో ఈ ట్రోఫీ గెలిచిన మొదటి జట్టుగా రికార్డు సాధించింది. ఫైనల్‌లో సంజూ శాంసన్ (46 బంతుల్లో 89, 5 ఫోర్లు, 8 సిక్స్‌లు), ఇషాన్ కిషన్ (25 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), అభిషేక్ శర్మ (21 బంతుల్లో 52, 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) విధ్వంసకర మెరుపులతో భారత్.. 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల రికార్డు స్కోరు చేసింది. ఛేదనలో బుమ్రా (4/15) పేస్ పదునుకు తోడు అక్షర్ పటేల్ (3/27) స్పిన్ మాయతో కివీస్ 19 ఓవర్లలో 159కే కుప్పకూలింది. టిమ్ సీఫర్ట్ (26 బంతుల్లో 52, 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) టాప్ స్కోరర్ కాగా కెప్టెన్ మిచెల్ శాంట్నర్ (35 బంతుల్లో 43, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) మినహా మిగిలినవారంతా నిరాశపరిచారు. బుమ్రాకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', శాంసన్‌కు(321 పరుగులు) 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డులు దక్కాయి.



# స్విస్ ఓపెన్ నుంచి సింధు ఔట్.. లక్ష్య సేన్ డౌటే..!



ప్రతిష్ఠాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో ఆడలేకపోయిన భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు (ూఎ ూఱఅసష్త్రబ) కీలక నిర్ణయం తీసుకుంది. తీవ్ర భయాందోళన మధ్య దుబాయ్ నుంచి స్వదేశం వచ్చిన సింధు.. స్విస్ ఓపెన్‌లోనూ ఆడకూడదని తీర్మానించుకుంది. మూడు రోజుల దుబాయ్‌లో బిక్కుబిక్కుమంటూ గడిపిన తను.. మానసికంగా, శారీరకంగా సన్నద్ధంగా లేనందునే స్విస్ ఓపెన్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్టు పేర్కొంది.సింధు బ్యాడ్మింటన్ కోచింగ్పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా దుబాయ్‌లో చిక్కుకున్న పీవీ సింధు ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు దూరమైంది. మూడు రోజుల తర్వాత స్వదేశం చేరుకున్న తెలుగు తేజం ఇంకా కుదురుకోలేదు. దాంతో.. వెంటనే కోర్టులోకి దిగేందుకు ఆమె సిద్ధంగా లేదు. సో.. స్విట్జర్‌లాండ్ ఓపెన్ టోర్నమెంట్ నుంచి వైదొలగాలని సింధు నిర్ణయించుకుంది.అవుట్ డోర్ గేమ్స్ రెండోసారి కూడా ఆల్ ఇంగ్లండ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్లో కంగుతిన్న లక్ష్య సేన్(ూఖఎంష్త్రఖ ూవఅ) సైతం ఈ పోటీల్లో ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. మార్చి 10 నుంచి మొదలయ్యే ఈ ఈవెంట్‌కు తాను అందుబాటులో ఉండదని ఆమె తెలిపింది. స్విట్జర్‌లాండ్‌లోని సెయింట్ జకొబ్‌షల్లేలో మార్చి 10వ తేదీ నుంచి మార్చి 15 వరకూ స్విస్ ఓపెన్ జరుగనుంది.

# భారత వరల్డ్‌కప్ కోచ్‌ను పట్టేసిన శ్రీలంక.. గెలుపు బాట తొక్కిస్తాడా..!

పొట్టి ప్రపంచకప్‌లో సూపర్ 8 దశలోనే నిష్క్రమించిన శ్రీలంక వన్డే ప్రపంచకప్‌పై గురి పెట్టింది. స్వదేశంలో చెత్త ఆటతో నిరాశపరిచిన లంకను గాడీలో పెట్టేందుకు గ్యారీ కిరెస్టెన్(+ఖతీఎ ఖఱతీర్‌వఅ)ను ఆశ్రయించింది ఆ దేశ బోర్డు. అనుభవజ్ఞుడైన ఈ దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడిని రెండేళ్ల కాలానికి ప్రధాన కోచ్‌గా నియమించింది శ్రీలంక క్రికెట్. సనత్ జయసూర్య (ూఖఅఫ్త్ర జీఖఝంబతీఱఖ) స్థానాన్ని కిర్‌స్టెన్ భర్తీ చేయనున్నాడు. సుదీర్ఘ అనుభవమున్న గ్యారీ ఏప్రిల్ నుంచి లంక కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు.


రెండేళ్ల కిత్రం టీ20 ప్రపంచకప్ వైఫల్యాన్ని సొంతగడ్డపై కొనసాగించిన శ్రీలంక సూపర్ 8లోనే ఇంటిదారి పట్టింది. వరల్డ్‌కప్ హీరో, మాజీ ఆటగాడు సనత్ జయసూర్య కోచింగ్‌లో ఏడాది కాలంగా గొప్పగా ఆడిన లంక.. వరల్డ్‌కప్‌లో మాత్రం తేలిపోయింది. స్వదేశంలోనూ చతికిలపడిన లంకకు కోచ్‌గా ఉండలేనని జయసూర్య వైదిలిగాడు. అతడి రాజీనామాతో కొత్త కోచ్ వేటను మొదలెట్టిన శ్రీలంక క్రికెట్ అనుభవజ్ఞుడైన గ్యారీ కిర్‌స్టెన్‌ను తదుపరి కోచ్‌గా నియమించింది. రెండేళ్ల కాంట్రాక్ట్‌లో భాగంగా ఏప్రిల్ 15వ తేదీ నుంచి అతడు కోచ్‌గా సేవలందించనున్నాడు.

కోచ్‌గా ఘనతలు..

ఆటగాడిగా విజయవంతమైన కిర్‌స్టెన్ కోచ్‌గానూ గొప్పగా రాణించాడు. 2011లో భారత జట్టు వన్డే వరల్డ్‌కప్ విజయంతో కీలకమైన గ్యారీ.. ఆపై ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ (+బయిఖతీఫ్ ఎఖఅం) జట్టును అరంగేట్రంలోనే ఛాంపియన్‌గా నిలిపాడు. అనంతరం పాకిస్థాన్ జట్టుకు కొన్నిరోజులు కోచ్‌గా సేవలందించిన అతడు.. పొట్టి వరల్డ్‌కప్‌లో నమీబియా జట్టుకు కన్సల్టెంట్‌గా పని చేశాడు. వచ్చే ఏడాది వరల్డ్‌కప్ పోటీలకు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా ఆతిథ్యమిస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయంగా101 టెస్టులు, 185 వన్డేల్లో దక్షిణాఫ్రికాకు కిర్‌స్టెన్ ప్రాతినిధ్యం వహించాడు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# అదే నా లైఫ్ యాంబిషన్

'అల్లు అర్జున్‌తో కలిసి నటించడం నా డ్రీమ్. ఆయనతో చిన్న రోల్ అయినా చేయడానికి నాకెలాంటి అభ్యంతరం లేదు' అంటున్నది ఢిల్లీ భామ రితికా నాయక్. 'అశోకవనంలో అర్జున కల్యాణం' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న ఈ వయ్యారి, 'మిరాయి'తో స్టార్ ఇమేజ్‌ని సొంతం చేసుకుంది.ప్రస్తుతం ఆనంద్ దేవరకొండ 'డ్యూయెట్'లోనూ, వరుణ్‌తేజ్ 'కొరియన్ కనకరాజు' చిత్రంలోనూ నటిస్తూ బిజీగా ఉన్నది రితికా నాయక్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'సినిమాల్లోకి రావాలని నేనెన్నడూ అనుకోలేదు. ఢిల్లీలోనే నా హయ్యర్ ఎడ్యుకేషన్ పూర్తయింది. ఏదైనా జాబ్ చూసుకుందాం అనుకున్నా. కానీ ఫ్రెండ్స్ బలవంతం పెట్టడంతో తప్పక 'ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్' 12 సీజన్‌లో పాల్గొన్నా. ఊహించని విధంగా ఆ కాంటెస్ట్‌లో విజేతగా నిలిచా. అక్కడ్నుంచి నా ఆలోచనా విధానమే మారిపోయింది. ఎవరు ఆడిషన్స్‌కి పిలిచినా వెళ్లేదాన్ని. చివరికి 'అశోకవనంలో అర్జున కల్యాణం'తో హీరోయిన్‌గా మారాను. తొలి సినిమాకే బెస్ట్ డెబ్యూగా సైమా అవార్డు రావడంతో చెప్పలేనంత ఆనందం అనిపించింది. ఇక 'మిరాయి' నిజంగా నా లైఫ్‌లో ఓ మిరాకిలే. ఈ సినిమా పుణ్యమా అని హిందీ ఆఫర్లు కూడా వస్తున్నాయి. ఏదేమైనా నా లైఫ్ యాంబిషన్ మాత్రం ఒకటే.. బన్నీతో కలిసి నటించాలి' అని అందం గా నవ్వేసింది రితికా నాయక్.

# పాత్ర కోసం చైతూ అంకితభావం

అగ్ర హీరో నాగచైతన్య రాబోతున్న సినిమా 'వృషకర్మ'. మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'విరూపాక్ష'ఫేం కార్తీక్ దండు దర్శకుడు. సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి ఎస్వీసీసీ అధినేత బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ప్రచారంలో భాగం గా విడుదల చేసిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన వస్తున్నదని చిత్రబృందం ఆనందం వ్యక్తం చేస్తోంది.ఈ క్రమంలో గురువారం హీరో నాగచైతన్యకు సంబంధించిన రెండు స్టిల్స్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇందులో పాత్ర కోసం కఠినమైన వ్యాయామం చేస్తూ దృఢకాయుడిగా కనిపిస్తున్న స్టిల్ ఒకటైతే.. గాయాలతో, యుద్ధానికి సిద్ధమైన యోధుడిగా కనిపిస్తున్న స్టిల్ మరొకటి. ఈ సినిమాలో చైతూ పోషిస్తున్న పాత్ర పేరు అర్జున్. ఆ పాత్ర స్వభావాన్ని సహజంగా ఆవిష్కరించేందుకు నాగచైతన్య చూపిస్తున్న అంకితభావానికి నిదర్శనం ఈ స్టిల్స్ అని మేకర్స్ చెబుతున్నారు.మైథలాజికల్, యాక్షన్ అంశాల మేలుకలయికగా ఈ సినిమా రూపొందుతున్నదని, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక ప్రాంతాల థియేట్రికల్ హక్కులను సుమారు 45కోట్లకు సితార సంస్థ సొంతం చేసుకున్నదని మేకర్స్ తెలిపారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో స్పర్శ్ శ్రీవాస్తవ, జయరామ్ కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: రాగుల్ డి.హెరియన్, సంగీతం: అజనీష్ బి.లోక్‌నాథ్, సమర్పణ: బాపినీడు.





# దుష్ప్రచారాన్ని ఇకపై సహించను!

## సోషల్‌మీడియా తప్పుడు కథనాలపై రష్మిక ఆగ్రహం

సామాజిక మాధ్యమాల ద్వారా తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై అగ్ర కథానాయిక రష్మిక మందన్న ఆగ్రహం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై తీవ్రంగా మండిపడింది. వారికి హెచ్చరికలు జారీ చేస్తూ గురువారం ఓ లేఖను విడుదల చేసింది. గత ఎనిమిదేళ్లుగా తనపై దుష్ప్రచారం చేస్తూ వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది.ఇన్నాళ్లు ఓపికతో భరించానని, ఇకపై ఇలాంటి చర్యల్ని ఏమాత్రం ఉపేక్షించేది లేదంటూ హెచ్చరించింది. '8ఏండ్ల కిందటి ఓ ప్రైవేటు సంభాషణలోని కొంత భాగాన్ని ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేస్తూ నా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. నేను ఎన్నడూ అనని పదాలను వండివార్చి నాపై అబద్ధపు కథనాలను రాస్తున్నారు. నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మరీ ముఖ్యంగా గడిచిన 24గంటల్లో నాపై తీవ్రమైన దుష్ప్రచారం జరిగింది. ఇది ముమ్మాటికీ నా పరువుపై, నా వ్యక్తిగత గోప్యతపై జరుగుతున్న దాడిగానే నేను భావిస్తున్నా. నా జీవితం నాది. దానిపై నిర్ణయాధికారాలు కూడా నావే. నా జీవితం ఎలా ఉండాలో మీరెలా నిర్ణయిస్తారు? ఇన్నాళ్లూ భరించాను. ఇక మౌనంగా ఉండలేను. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, కొన్ని మీడియా సంస్థలకు 24గంటల సమయం ఇస్తున్నా. నాపై రాసిన తప్పుడు కథనాలను వెంటనే తొలగించాలి. లేని పక్షంలో సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. కోర్ట్ నోటీసులు జారీ చేస్తాను' అంటూ ఘాటుగా స్పందించింది రష్మిక మందన్న.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com